

శాసనమండలిలో వైసీపీ సభ్యులు ప్రదర్శించిన వైఖరి హిందువుల భావాలను గాయపరిచింది. శ్రీ వెంకటేశ్వర స్వామి చిత్రాలను సభలో అవమానకరంగా పడేయడం అసహనీయమైన చర్య. ప్రజల విశ్వాసాలు, ఆధ్యాత్మిక విలువల పట్ల గౌరవం లేకుండా ప్రవర్తించడం తీవ్రంగా ఖండించదగిన విషయం.

ఆలపాటి రాజేంద్రప్రసాద్, ఎమ్మెల్సీ



శనివారం 21.02.2026

INK OF TRUTH

# జర్నలిస్ట్ ఫైల్

తెలుగు దినపత్రిక

సంపుటి - 33 సంచిక - 305 www.journalistfile.com పేజీలు 8 వెల : రూ.5.00


# నాలెడ్జి, క్రియేటర్ ఎకానమీ కేంద్రంగా ఏపీ



- టెక్ నైపుణ్యాలున్న యువశక్తి రాష్ట్రానికి అతిపెద్ద వనరు
- ఏఐ లివింగ్ ల్యాబ్స్, డిజైన్ ఇంజనీరింగ్‌లో భాగస్వామ్యం
- ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్‌లో దిగ్గజ పారిశ్రామికవేత్తలతో సీఎం చంద్రబాబు భేటీ
- సదస్సులో ఏఐ సాంకేతికత ప్రదర్శన స్టాళ్లను సందర్శించిన సీఎం






ఢిల్లీ (జర్నలిస్ట్ ఫైల్) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని క్రియేటర్ ఎకానమీగా తీర్చిదిద్దేందుకు వీలుగా తగిన ప్రణాళికల్ని సిద్ధం చేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. దీనికి వివిధ టెక్ కంపెనీల భాగస్వామ్యం కూడా అవసరమని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఏపీలో టెక్ నైపుణ్యాలు ఉన్న యువశక్తి అతిపెద్ద వనరు అని ఆయన వ్యాఖ్యానించారు. వారిని ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, క్వాంటం టెక్నాలజీ రంగాల్లో నిపుణులుగా తయారు చేసేందుకు ఉన్న అవకాశాలను వినియోగించుకుంటామని ఆయన వెల్లడించారు. ఢిల్లీలోని ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026 లో దిగ్గజ పారిశ్రామిక వేత్తలతో ఆయన వేర్వేరుగా భేటీ అయ్యారు. భారత్ మండపంలో ఉన్న ఏపీ పెవిలియన్ లో ఆడోబ్ సీఈఓ శాంతనూ నారాయణ్, ఆటోడెస్క్ ఏఐ హెడ్ మైక్ హాలే, ఆరామ్ కో ఇండియా డైరెక్టర్ అబ్దుల్ రెహమాన్ ఐతుకైర్ ముఖ్యమంత్రితో సమావేశం అయ్యారు. వీరితో పాటు లెగో ఎడ్యుకేషన్ వైస్ ప్రెసిడెంట్ టామ్ హాల్, ఆధార్ ఫౌండర్ సీటీఓ శ్రీకాంత్ నాదముని, కాలిఫోర్నియాకు చెందిన ఖోస్లా వెంచర్స్ మేనేజింగ్ డైరెక్టర్ వినోద్ ఖోస్లా సీఎంతో భేటీ అయ్యారు. ఏపీలో సౌర విద్యుత్ సహా క్లీన్ ఎనర్జీ ప్రాజెక్టులపై సౌదీ ఆరామ్ కో ప్రతినిధులతో ముఖ్యమంత్రి చంద్రబాబు చర్చలు జరిపారు. ఏపీలో తమ కార్యకలాపాలను విస్తరించాలని సౌదీ ఆరామ్ కో ను ముఖ్యమంత్రి ఆహ్వానించారు. గ్రీన్ ఎనర్జీ ఉత్పాదనకు ఏపీ అత్యంత అనువైన ప్రాంతమని ముఖ్యమంత్రి వివరించారు. డౌన్ స్ట్రీమ్ పరిశ్రమలతో సహా సమగ్రమైన ఎకోసిస్టమ్ నిర్మాణంపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి పెట్టిందని వెల్లడించారు. ప్రముఖ టెక్ కంపెనీ ఆడోబ్ సిస్టమ్స్ సీఈఓ శంతనూ నారాయణ్ తో ముఖ్యమంత్రి చర్చలు జరిపారు. ఏపీని నాలెడ్జి హబ్ గా మార్చడమే తన లక్ష్యమని ఏపీలో క్వాంటం కంప్యూటింగ్, డేటా సెంటర్లు, డ్రోన్, స్పేస్ సిటీల ఏర్పాటుపై దృష్టి పెట్టామని ముఖ్యమంత్రి వివరించారు. రియల్ టైమ్ గవర్నెన్స్, పర్సనలైజ్డ్ మెడిసిన్ వంటి అంశాలపై భవిష్యత్ కార్యాచరణను సీఎం ప్రస్తావించారు. వచ్చే 25 ఏళ్లపాటు దేశానికి, రాష్ట్రానికి అతి పెద్ద వనరుగా మిగతా 2లో...

# దైవ చిత్రాలతో వైసీపీ రాజకీయం గర్హనీయం

## వైసీపీ క్షమాపణ చెప్పాలి : ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్



అమరావతి (జర్నలిస్ట్ ఫైల్) : శాసనమండలిలో వైసీపీ సభ్యులు వ్యవహరించిన తీరు హిందువుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీసిందని ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ మండిపడ్డారు. కలియుగ దైవంగా భావించే శ్రీ వెంకటేశ్వర స్వామి ఫొటోలను సభలో విచ్చలవిడిగా పడేయడం మహా అపచారమని, దీనికి వారు వెంకన్న ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ఈ ఘటనపై వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి, ఆ పార్టీ ఎమ్మెల్సీలు తక్షణమే హిందూ సమాజానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

శుక్రవారం జరిగిన శాసనమండలి సమావేశాల్లో వైసీపీ సభ్యులు ప్లకార్డుల రూపంలో తీసుకొచ్చిన శ్రీ వెంకటేశ్వర స్వామి చిత్రాలను సభలో పడేయడం గర్హనీయమని ఆయన పేర్కొన్నారు. తెలుగు జాతి ఇలవేల్పుగా భావించే శ్రీ వెంకటేశ్వర స్వామి చిత్రాలతో రాజకీయం చేయడం క్షమించరాని చర్య అని విమర్శించారు. జగన్ సూచనల మేరకే తమ రాజకీయ ప్రయోజనాల కోసం మండలిలో ఈ విధంగా వ్యవహరించారని ఆరోపించారు.

ప్రజల పట్ల గౌరవం, బాధ్యత వైసీపీ సభ్యుల్లో కనిపించడం లేదని, చివరకు దైవభక్తి పట్ల పాపభీతి కూడా లేకుండా ప్రవర్తిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పవిత్రమైన తిరుపతి లడ్డూ ప్రసాదాన్ని అపవిత్రం చేసిన వ్యవహారంలో సీబీఐ నియమించిన సిట్ నివేదిక కూడా విషయాన్ని స్పష్టం చేసిందని తెలిపారు. ఆ అంశం నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు, బడ్జెట్ సమావేశాలు ప్రారంభమైన నాటి నుంచే మిగతా 2లో...

# 20 లక్షల ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు ఉచిత విద్యుత్



- 160 గిగావాట్ల పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తే లక్ష్యం
- దేశంలో తొలిసారి ట్రూ డౌన్ చేసిన ఘనత కూటమిదే
- జెన్కో నుంచి రికార్డుల స్థాయిలో విద్యుత్ ఉత్పత్తి
- విద్యుత్ కొనుగోళ్లు తగ్గించి రూ.890 కోట్లు ఆదా చేశాం
- ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్

అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) : ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ ద్వారా 160 గిగావాట్ల పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకెళ్తుందని రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. అసెంబ్లీలో బడ్జెట్‌పై జరిగిన చర్చలో మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ... రాష్ట్ర విద్యుత్ రంగాన్ని దీర్ఘకాలిక స్థిరత్వం, పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి, వినియోగదారుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి చేస్తున్నామని స్పష్టం చేశారు. మిగతా 2లో...

# ఏపీలో ఏఐ, క్వాంటం ఎకో సిస్టం కోసం ఒప్పందాలు

- క్వాంటం-ఏఐ రంగంలో నైపుణ్య శిక్షణ-మౌళిక సదుపాయాల కల్పనపై 7 ఎంఓయులు
- ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ సీఎం చంద్రబాబు సమక్షంలో వివిధ సంస్థలతో ఒప్పందాలు





ఢిల్లీ (జర్నలిస్ట్ ఫైల్) : ఆంధ్రప్రదేశ్ ను భవిష్యత్ టెక్నాలజీ రంగంలో ఛాంపియన్ గా నిలిపేలా రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది. అమరావతిని క్వాంటం వ్యాలీగా అభివృద్ధి చేసే ప్రక్రియలో భాగంగా అమరావతి క్వాంటం కంప్యూటింగ్ సెంటర్ నిర్మాణానికి శంకుస్థాపన చేసింది. ఈ క్రమంలో ఢిల్లీలోని భారత మండపంలో జరుగుతున్న ఇండియా-ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ లో రాష్ట్ర ప్రభుత్వం ఏడు ఒప్పందాలు కుదుర్చుకుంది. ఐబీఎం సహా వివిధ ప్రముఖ సంస్థలతో కుదుర్చుకున్న ఈ ఒప్పందాలు సీఎం చంద్రబాబు సమక్షంలో కుదిరాయి. ఏపీలో క్వాంటం-ఏఐ రంగాల్లో నైపుణ్యాభివృద్ధి, మౌళిక వసతుల కల్పన దిశగా ఈ ఒప్పందాలు ఉపయోగపడనున్నాయి. ఏపీని క్వాంటం-ఏఐ హబ్ గా తీర్చిదిద్దడం అమరావతిలోని క్వాంటం వ్యాలీకి జాతీయ, అంతర్జాతీయ స్థాయి గుర్తింపు తేవడానికి, ఏపీలో ఏఐ-క్వాంటం ఎకో సిస్టం పెంపొందించడానికి బాటలు వేసేలా ఈ ఏడు ఎంఓయులను ప్రభుత్వం కుదుర్చుకుంది. అలాగే భవిష్యత్ టెక్నాలజీని అందిపుచ్చుకునేలా విద్యార్థులు, యువతకు ఏఐ-క్వాంటం రంగాల్లో శిక్షణ ఇవ్వనున్నారు. ప్రభుత్వ శాఖల్లో ఏఐ-క్వాంటం వినియోగం, టెక్నాలజీ ద్వారా ప్రజలకు సేవలను సులభతరం చేయడం వంటి అంశాలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రధానంగా దృష్టి సారించింది.

**సీఎం చంద్రబాబు సమక్షంలో కుదుర్చుకున్న 7 ఒప్పందాల వివరాలు:** క్వాంటం, ఏఐలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేసేందుకు యూనైటెడ్ నేషన్స్ ఇంటర్నేషనల్ కంప్యూటింగ్ సెంటర్ తో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. అమరావతి క్వాంటం వ్యాలీలో ఈ ఏడాది చివరి నాటికి ఏఐ క్వాంటం ఎక్స్ లెన్స్ సెంటర్ ఏర్పాటు చేసేలా కార్యాచరణ రూపొందించుకోవాలని ఎంఓయులో పేర్కొన్నారు. ఏఐ-క్వాంటం డిజిటల్ ఎంబసీగా సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ ను తీర్చిదిద్దేలా ప్రణాళికలు రూపొందించేలా ఈ ఎంఒయూ ఉపకరించనుంది. మిగతా 2లో...

### మన చరిత్ర, సంస్కృతికి చిహ్నంగా

# అమరావతి స్టేట్ సెంట్రల్ లైబ్రరీ


- ప్రపంచస్థాయి ప్రమాణాలతో జ్ఞాన కేంద్రంగా సెంట్రల్ లైబ్రరీని తీర్చిదిద్దాలి
- విద్యాశాఖపై సమీక్షలో మంత్రి నారా లోకేష్ ఆదేశం
- సెంట్రల్ లైబ్రరీ భవన నమూనాను పరిశీలించి పలు సూచనలు చేసిన మంత్రి



అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) : ప్రజా రాజధాని అమరావతిలో నిర్మించబోయే స్టేట్ సెంట్రల్ లైబ్రరీ ఆంధ్రప్రదేశ్ చరిత్ర, సంస్కృతికి చిహ్నంగా ఉండాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఉండవల్లి నివాసంలో పాఠశాల విద్యాశాఖ ఉన్నతాధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. అమరావతిలో త్వరలో నిర్మించబోయే స్టేట్ సెంట్రల్ లైబ్రరీ భవన నమూనాను మంత్రి పరిశీలించారు. సెంట్రల్ లైబ్రరీకి సంబంధించి నిపుణులు రూపొందించిన వీడియోను వీక్షించారు. పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రపంచస్థాయి ప్రమాణాలతో, ఆధునిక సాంకేతిక వసతులతో జ్ఞాన కేంద్రంగా సెంట్రల్ లైబ్రరీని తీర్చిదిద్దేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మన ఘన చరిత్ర, వారసత్వానికి చిహ్నంగా నిలవాలి. ప్రజల ఆశయాలు, ఆకాంక్షలను ప్రతిబింబించేలా సెంట్రల్ లైబ్రరీ ఉండాలి. ఆర్కైవ్స్, ఆడిటోరియం వసతులతో పాటు 15 లక్షలకు పైగా పుస్తకాలు అందుబాటులో ఉండేలా చూడాలి. జ్ఞానకేంద్రంగానే కాకుండా విద్యార్థుల సమగ్ర వికాసానికి దోహదపడాలి. అన్నివర్గాల ప్రజలు సెంట్రల్ లైబ్రరీతో అనుసంధానం కావాలి. ఇందుకు సంబంధించి మొత్తం ఎకోసిస్టమ్ అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.

**పదో తరగతి పరీక్షలు, అభ్యసన సామర్థ్యాల పెంపుపై చర్చ :** ప్రభుత్వ పాఠశాలల్లో ఎఫ్ఎల్ఎన్ అమలుతీరు, క్లిక్కర్ వీడియోలు, పదో తరగతి విద్యార్థులకు వంద రోజుల ప్రణాళికపైనా సమావేశంలో చర్చించారు. మిగతా 2లో...

# ఏపీలో క్రైమ్ రేటు 6 శాతం తగ్గింది



- సైబర్ నేరాల నియంత్రణకు చర్యలు
- గత ప్రభుత్వంలో మహిళలు బయటకు రావడానికి భయపడేవాళ్లు
- కూటమి ప్రభుత్వం మహిళల రక్షణకు అధిక ప్రాధాన్యత ఇస్తుంది
- తప్పు చేసిన వారికి శిక్ష తప్పదు.లిగీత దాటితే కటకటాలేలి...హోం మంత్రి అనిత

అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) : ఏపీలో వైసీపీ ప్రభుత్వంతో పోలిస్తే కూటమి నాయకత్వంలో క్రైమ్ రేటు 6 శాతం తగ్గిందని హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. హోంశాఖ బడ్జెట్ డిమాండ్ ను అసెంబ్లీలో ప్రవేశపెట్టిన సందర్భంగా ఆమె మాట్లాడారు. 2లో...

# ప్రజల ఆస్తుల రక్షణే ధ్యేయంగా రెవెన్యూ వ్యవస్థలో సంస్కరణలు



- వివాదాలు ఆస్కారం లేకుండా బ్లాక్ చైన్ టెక్నాలజీ
- భూ ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు
- రెవెన్యూ, రిజిస్ట్రేషన్ మరియు విపత్తు నిర్వహణకు రూ.3,867.52 కోట్ల కేటాయింపు
- బడ్జెట్ కేటాయింపులపై చర్చ సందర్భంగా రెవెన్యూ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ మిగతా 2లో...

# కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు తీర్మానం చేసి హైకోర్టుకు పంపాం



- న్యాయ శాఖలో ఖాళీల భర్తీ, భవనాలు, మౌలిక సదుపాయాల కోసం చర్యలు
- దుష్ట పరిపాలన మళ్లీ రాకూడదు
- చంద్రబాబు అరెస్టు సమయంలో పోలీసుల తీరు దుష్టపాలన కు నిదర్శనం
- నంద్యాల లో జరిగిన ఘటనను అసెంబ్లీలో వెల్లడించిన మంత్రి ఫరూక్ మిగతా 3లో...

# ఒక్క పింఛన్‌ను కూడా తొలగించలేదు



- మంత్రి కొండపల్లి శ్రీనివాస్

అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హుల పింఛన్లలో ఒక్కటినీ తొలగించలేదని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ స్పష్టం చేశారు. శుక్రవారం అసెంబ్లీ మీడియా పాయింట్‌లో మాట్లాడుతూ పింఛన్లపై జరుగుతున్న ప్రచారాన్ని ఖండించారు.

అర్హులందరికీ పింఛన్లు అందిస్తున్నామని, కేవలం మృతి చెందిన వారు లేదా శాశ్వతంగా వలస వెళ్లిన వారి పింఛన్లు మాత్రమే తొలగించామని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు అర్హులందరికీ ఖచ్చితంగా పింఛన్ అందేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పింఛన్లు, రుణాల విషయంలో అసత్యాలు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. మాజీ ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తి ఆధారాలు లేకుండా వ్యాఖ్యలు చేయడం ద్వారా ప్రజల్లో అపోహలు, భయాలు సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. మిగతా 2లో...

### రాష్ట్ర భవిష్యత్తును మార్చేలా

# రేర్ ఎర్త్ మినరల్ కారిడార్



- అపార ఖనిజ వనరుల్ని అభివృద్ధికి వినియోగించుకుందాం
- గత ఐదేళ్లు మైనింగ్ రంగాన్ని దోపిడీ కోసం వాడుకున్నారు
- రేర్ ఎర్త్ మినరల్స్ తవ్వకంతో పాటు వేల్యూ ఎడిషన్ అత్యవసరం
- ఇంటిగ్రేటెడ్ వేల్యూ చైన్ ఏర్పాటు చేయబోతున్నామని ప్రకటించిన మంత్రి కొల్లు రవీంద్ర మిగతా 3లో...

# గిరిజన ప్రాంతాల్లో 5 మల్టీ స్పెషాల్టీ ఆసుపత్రులు



- 2028 నాటికి సెకండరీ ఆసుపత్రుల్లో వైద్యుల కొరత తీరుస్తాం!
- రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడి

అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) : గిరిజన ప్రాంతాలైన సీతంపేట, పార్వతీపురం, దోర్నాల, రంపచోడవరం, బుట్టాయి గూడెంలో మల్టీ స్పెషాల్టీ ఆసుపత్రులను దశల వారీగా ఈ ఏడాది చివరి నాటికి పూర్తిస్థాయిలో వినియోగంలోనికి తెస్తామని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. రాష్ట్ర శాసనసభలో శుక్రవారం సభ్యులు నిమ్మక జయకృష్ణ అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధామిస్తూ మారుమూల గిరిజన ప్రాంతాల్లో వైద్య సేవల మెరుగుపరచడానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందన్నారు సీతంపేట, పార్వతీపురం, దోర్నాల, రంపచోడవరం, బుట్టాయి గూడెంలో మల్టీ స్పెషాల్టీ ఆసుపత్రుల ఏర్పాటుకు గత ప్రభుత్వం నిధుల వ్యయంపై పరిపాలనాపరమైన ఆమోద ఉత్తర్వులు ఇచ్చినప్పటికీ నిర్మాణాలు మిగతా 3లో...

# దైవ చిత్రాలతో వైసీపీ రాజకీయం గర్హనీయం



(మొదటి పేజీ తరువాయి)

వైసీపీ సభ్యులు ఉద్దేశపూర్వకంగా సభను అడ్డుకుంటున్నారని ఆరోపించారు.

ప్రజా సమస్యలతో పాటు తిరుపతి లడ్డూ అంశంపై కూడా చర్చకు తాము సిద్ధమని ప్రకటించినప్పటికీ, వైసీపీ సభ్యులు స్పందించడం లేదన్నారు. తమ తప్పులు బయటపడకుండా డైవర్షన్ రాజకీయాలకు పాల్పడుతూ సభా కార్యక్రమాలను భంగపరుస్తున్నారని విమర్శించారు.

ఇదిలా ఉండగా, హెరిటేజ్ సంస్థకు, తిరుమల తిరుపతి దేవస్థానానికి ఎటువంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. 33 ఏళ్లుగా హెరిటేజ్ ప్రజల విశ్వాసాన్ని గెలుచుకుని వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకుంటూ వస్తోందని తెలిపారు. ఈ వ్యవహారంలో తప్పుడు ఆరోపణలు చేయడం సరైన పద్ధతి కాదని ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు.

# మన చరిత్ర, సంస్కృతికి చిహ్నంగా అమరావతి స్టేట్ సెంట్రల్ లైబ్రరీ

(మొదటి పేజీ తరువాయి)

విద్యార్థుల హాజరు, మార్కులు వంటివి తెలుసుకునేందుకు ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశపెట్టిన లీప్ యాప్ ను ఎంత మంది తల్లిదండ్రులు డౌన్ లోడ్ చేసుకున్నారో మంత్రి ఆరా తీశారు. విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కలిగించేందుకు చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఏఐ టూటర్ వినియోగం, నిడమర్రు పాఠశాల అభివృద్ధి పనులతో పాటు పదో తరగతి పబ్లిక్ పరీక్షల జవాబుపత్రాల మూల్యాంకనం, డీఎస్సీ వంటి అంశాలపైనా సమావేశంలో చర్చించారు.

ఈ సమావేశంలో రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్, పాఠశాల విద్య కమిషనర్ వి.విజయరామరాజు, సమగ్రశిక్ష స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్ బి.శ్రీనివాసరావు, పబ్లిక్ లైబ్రరీస్ డైరెక్టర్ కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో క్రైమ్ రేటు 6 శాతం తగ్గింది

(మొదటి పేజీ తరువాయి)

సైబర్ నేరాల నియంత్రణకు తగిన చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. వైసీపీ కార్యకర్తలు రప్పా రప్పా అంటూ రెచ్చగొట్టేలా ప్రవర్తిస్తే చూస్తూ ఊరుకోబోమని మంత్రి అనిత హెచ్చరించారు. రాష్ట్రాభివృద్ధికి లా అండ్ ఆర్డర్ చాలా ముఖ్యమని, అది లేకనే గత ప్రభుత్వంలో రాష్ట్రానికి ఒక్కపరిశ్రమ కూడా రాలేదన్నారు.

కూటమి ప్రభుత్వ హయాంలో లా అండ్ ఆర్డర్ చక్కగా పనిచేయడం వల్లే క్రైమ్ రేట్ తగ్గిందన్నారు. అందుకే దేశంలోనే ఎక్కువ పెట్టుబడులు సాధించిన రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలిచిందని చెప్పారు. గత ప్రభుత్వ పాలనలో మహిళలు బయటకు రావడానికి కూడా భయపడేవాళ్లు అని, చట్టబద్ధత లేని దిశా యాప్ పేరుతో ప్రజలను మోసం చేశారన్నారు. కానీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి పాలనలో కూటమి ప్రభుత్వం మహిళల రక్షణకు కట్టుబడి ఉందన్నారు. శక్తి యాప్, శక్తి టీమ్స్ తో మహిళా రక్షణకు కృషి చేస్తున్నామని చెప్పారు. అందుకే రాష్ట్రంలో మహిళలపై నేరాలు 4.4 శాతం తగ్గాయని స్పష్టం చేసారు. తప్పు చేసిన వారికి శిక్ష తప్పదని, గీత దాటితే కటకటాలే అని హెచ్చరించారు. సైబర్ క్రైమ్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి జిల్లాలో సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ లు ఏర్పాటు చేస్తున్నామని, ప్రజలకు వివిధ కార్యక్రమాలు ద్వారా అవగాహన కల్పిస్తున్నాం అన్నారు.

# ఒక్క పింఛన్‌ను కూడా తొలగించలేదు

(మొదటి పేజీ తరువాయి)

వాస్తవాలను తెలుసుకోవాలంటే సమాచార హక్కు చట్టం ద్వారా ఎవరైనా వివరాలు పొందవచ్చని, కానీ మాజీ ముఖ్యమంత్రి పేర్కొన్న గణాంకాలు ఎక్కడి నుంచి వచ్చాయో స్పష్టత లేదని వ్యాఖ్యానించారు. ఇప్పటికే ఆరు లక్షల పింఛన్లు తొలగించారని, వచ్చే నెలలో మరో ఏడున్నర లక్షలు తొలగిస్తారని చెప్పడం ఆస్యాస్పదమని అన్నారు.

2024 జూన్ 1న రాష్ట్రంలో 65.18 లక్షల పింఛనుదారులు ఉండగా ప్రస్తుతం 62.94 లక్షల మంది ఉన్నారని, అంటే సుమారు 2.35 లక్షల పింఛన్లు మాత్రమే తగ్గాయని వివరించారు. గత 20 నెలల్లో మృతి చెందినవారి లేదా శాశ్వతంగా వలస వెళ్లిన వారి పింఛన్లను మాత్రమే తొలగించామని స్పష్టం చేశారు. అనర్హులు పింఛన్లు పొందుతున్నట్టు ఫిర్యాదులు వస్తే జిల్లా కలెక్టర్ స్థాయిలో విచారణ జరిపి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

గత ప్రభుత్వ కాలంలో ఆరు అంశాల ధృవీకరణ పేరుతో 11 లక్షల పింఛన్లు తొలగించారని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం బేవరేజెస్ కార్పొరేషన్ ద్వారా 11,140 కోట్ల రూపాయలను సంక్షేమ పథకాలకు వినియోగించిందని, గత ప్రభుత్వం అదే చట్టంలోని నిబంధనల ప్రకారం 18,472 కోట్ల రూపాయలు వినియోగించిందని వివరించారు.

మహిళలకు అందిస్తున్న రుణాలు తగ్గలేదని, బకాయిలు కూడా తగ్గలేదని చెప్పారు. వార్షిక ప్రణాళికలు, సూక్ష్మ ప్రణాళికలను అమలు చేస్తూ మహిళా సాధికారతకు ప్రాధాన్యత ఇస్తున్నామని మంత్రి పేర్కొన్నారు.

# విద్యుత్ ఘతన ప్రమాదంలో దగ్నమైన ఇల్లు



**బ్రహ్మంగారిమఠం (జర్నలిస్ట్ ఫైల్ ):** బ్రహ్మంగారిమఠం మండల కేంద్రమైన కక్కయ్య మఠం సమీపంలో నివాసముంటున్న వెంకటేష్ కు చెందిన ఇల్లు విద్యుత్ ఘాతన ప్రమాదంలో పూర్తిగా దగ్ధమైంది వివరాల్లోకెళితే బ్రహ్మంగారిమఠంలోని బద్వేల్ రోడ్డు కక్కయ్య మఠం సమీపంలో వెంకటేష్ నివాసము ఏర్పాటు చేసుకొని గత పది సంవత్సర నుండి నివాసం ఉంటున్నాడు అయితే రాత్రి 12 గంటల సమయంలో అతను తన భార్య 5 మంది పిల్లలను నిద్రిస్తుండగా ఒకసారిగా మంటలు చెలరేకడంతో వెంకటేష్ అప్రమత్తమై అతను తన పిల్లలను తన భార్యను తీసుకొని ఇంటి బయటకు పరుగులు తీశాడు ఆ సమయంలో ఇంటిలో వస్తువులను ఏవి బయటకు తీయకపోవడంతో ఇంట్లో ఉన్న బీరువా అందులో ఉన్న 20వేల నగదు టీవీ ఫ్రిడ్జ్ వంట సామాన్లు అన్నీ కూడా అగ్నికి ఆహుతి అయ్యాయి కట్టు బట్టలతో బయట పడడంతో ప్రభుత్వం వారిని ఆదుకోవాలని స్థానికులు ప్రజాసంఘాలవారు తెలియపరిచారు ఈ విషయాన్ని తెలుసుకున్న స్థానిక ప్రజలు ఎస్సార్ శ్రీనివాసులురెడ్డి నాయకత్వంలో పదివేల రూపాయలు నగదు రెండు బియ్యం ప్యాకెట్లను ఇచ్చి ఇంకా ఎవరైనా దాతలు ఉంటే నిరుపేద కుటుంబమైన వారిని ఆదుకోవాలని వారు తెలిపారు.

# ఏపీలో ఏఐ, క్వాంటం ఎకో సిస్టం కోసం ఒప్పందాలు

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్ర ప్రభుత్వంతో జరిగిన ఒప్పందం కార్యక్రమానికి యూఎన్ఐసీసీ డైరెక్టర్ సమీర్ చౌహాన్ సహా ఆ సంస్థ ప్రతినిధులు హాజరయ్యారు.

క్వాంటం, ఏఐ, సైబర్ సెక్యూరిటీలో రాష్ట్రంలోని 1 లక్ష మంది యువతకు శిక్షణ ఇచ్చేలా రాష్ట్ర ప్రభుత్వం ఐబీఎంతో ఎంఓయూ చేసుకుంది. ఐబీఎం గ్లోబల్ డిజిటల్ లెర్నింగ్ ప్లాట్ ఫాం ద్వారా ఐటీ పరిశ్రమకు అవసరమైన నైపుణ్యాల్లో శిక్షణ ఇచ్చేలా ఐబీఎం అంగీకరించింది. భారత్ లో భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా టెక్ వర్క్ ఫోర్సును సిద్ధం చేసుకునే లక్ష్యాల్లో భాగంగా ఐబీఎం శిక్షణా కార్యక్రమాన్ని రూపందించింది. ఒప్పందం కార్యక్రమానికి ఐబీఎం ఇండియా ఎండీ సందీప్ పటేల్, ఆ సంస్థ దక్షిణాసియా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కిషోర్ బాలాజీ, ఐబీఎం రీసెర్చ్ లాబ్స్ డైరెక్టర్ అమిత్ సింఘీ తదితరులు హాజరయ్యారు.

ఏపీలో క్వాంటం ఏఐ యూనివర్సిటీ ఏర్పాటుపై నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఐటీ–చీ×జూ×తో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. దక్షిణ భారతదేశంలో మొట్ట మొదటి ఏఐ, క్వాంటం డీమ్డ్



యూనివర్సిటీ క్యాంపస్‌ను ఏర్పాటు చేసేలా నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ ప్రణాళిక రూపొందించింది. మౌలిక సదుపాయాలకు కేంద్రం నిధులు కల్పించనుంది. అలాగే భూమి, క్వాంటం హార్డ్‌వేర్ ను రాష్ట్ర ప్రభుత్వం సమకూర్చేలా ఒప్పందం కుదుర్చుకుంది. అమరావతిని క్వాంటం కంప్యూటింగ్ లో నేషనల్ హబ్ గా తీర్చిదిద్దేలా కార్యాచరణ రూపొందించారు. ఈ కార్యక్రమంలో NIELIT డైరెక్టర్ జనరల్ డాక్టర్ మదన్ మోహన్ త్రిపాఠి, కంట్రోలర్ జనరల్ డాక్టర్ అలోక్ త్రిపాఠి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి ఏఐ టెక్ హబ్–5 లేయర్డ్ స్వదేశీ ఏఐ స్టాక్ నిర్మించేలా భారత్ జెన్–నెక్స్ జెన్–ఐబీఎంతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. ప్రభుత్వంలోని వివిధ సంస్థలకు సేవలందించడంతోపాటు 22 భారతీయ భాషలను అనుసంధానించేలా ప్లాట్ ఫామ్ ఏర్పాటు చేసేలా ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ ఒప్పందం కార్యక్రమంలో భారత్ జెన్ సీఈఓ హృషీకేశ్ మోహల్ బాల్, ప్రతినిధి రామకృష్ణన్ లు నెక్స్ జెన్ సీఈఓ రాజగోపాల్, ఐబీఎం రీసెర్చ్ ల్యాబ్స్ డైరెక్టర్ అమిత్ సింఘీ పాల్గొన్నారు.

ఏపీలోని 50 ఉన్నతవిద్యా సంస్థల్లో ఏఐ, క్వాంటం టెక్నాలజీని బలోపేతం చేసేలా ఏఐ అకాడెమీ, ఏఐ శాండ్ బాక్స్ ఏర్పాటు చేసేందుకు కాలిబో ఏఐ సంస్థతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. గ్రాడ్యుయేట్లు, పీజీ విద్యార్థులకు అవగాహన కల్పించడం, ఫ్యాకల్టీ డెవలప్మెంట్ కోసం ఏఐ శాండ్ బాక్స్–ఇన్నోవేషన్ ల్యాబ్స్ ఏర్పాటు చేసేలా ఎంఓయూ చేసుకున్నారు. ఏఐ ఇంటిగ్రేటెడ్ కరిక్యులమ్, నైపుణ్య శిక్షణ వంటి అంశాలపై ఫోకస్ పెట్టేలా కాలిబో సంస్థతో రాష్ట్రప్రభుత్వం అంగీకారం కుదుర్చుకుంది. ఈ ఎంఓయూ కార్యక్రమంలో రాజ్ వట్టికూటి, అరబిందో సాహూ, విపుల్ వలంజీ, పింటో జోయ్సన్, జోహన్నెస్ ష్రోడర్ తదితరులు పాల్గొన్నారు.

అమరావతి క్వాంటం వ్యాలీలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేసేలా వైజర్ సంస్థతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. ఈ ఏడాది చివరి నాటికి 3.50 లక్షల మంది ఏఐ–క్వాంటం లెర్నర్లు, 2027 నాటికి 6 లక్షల మందిని సిద్ధం చేసేలా ఈ ఒప్పందం ఉంది. ఈ ఎంఓయూలో క్వాంటం సొల్యూషన్స్ హెడ్ వర్ధన్ సెహగల్, రాజ్ వట్టికూటి బృందం పాల్గొంది.

ఏపీలో ఏఐ ట్యూటర్ ఏర్పాటు అంశంపై ఐఐటీ మద్రాస్ తో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల విద్యార్థుల కోసం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ట్యూటర్ ను అందుబాటులోకి తీసుకువచ్చేలా ఎంఓయూ కుదిరింది. ఈ కార్యక్రమంలో ఐఐటీ మద్రాస్ డైరెక్టర్ ప్రొఫెసర్ కామ కోటి, ప్రొఫెసర్ మితేష్ పాల్గొన్నారు.

# నాలెడ్జి, క్రియేటర్ ఎకానమీ కేంద్రంగా ఏపీ

(మొదటి పేజీ తరువాయి)

యువశక్తి మారనుందని సీఎం వివరించారు. క్రియేటర్ ఎకానమీని పెద్ద ఎత్తున ప్రోత్సహించడానికి సహకారం అందించాలని అన్నారు. విద్యార్థులు, నిపుణులకు మరింత నైపుణ్యాలను అందించేలా ప్రత్యేకంగా క్రియేటర్ సాఫ్ట్ వేర్ ను అందించనున్నట్టు శాంతనూ నారాయణ్ తెలిపారు. ఏఐ లివింగ్ ల్యాబ్స్ తో పాటు పౌరసేవల డిజిటలైజేషన్ అంశంపై కూడా ఇరువురి మధ్యా లోతైన చర్చ జరిగింది.

**ఏఐ లివింగ్ ల్యాబ్స్ తో నైపుణ్యం పెంపు :** ఆంధ్రప్రదేశ్ లో ఏఐ లివింగ్ ల్యాబ్స్ ఏర్పాటు కోసం ఎన్విడియా సంస్థ సహకారం అందించాలని ఆ సంస్థ వైస్ ప్రెసిడెంట్ కాలిస్టారెడ్మెండ్ కు ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. ఆ సంస్థ ప్రతినిధుల బృందంతో ముఖ్యమంత్రి భేటీ అయ్యారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా యువతను ప్రోత్సహించేందుకు భాగస్వామ్యం వహించాలని కోరారు. అలాగే ఐఐటీ తిరుపతి, ఐఐఎస్ఈఆర్ తిరుపతి తో కలిసి ఏపీ ఫస్ట్ కార్యక్రమంలో భాగస్వామి కావాలన్నారు. ఏపీలో డిజైన్ ఇంజనీరింగ్ సొల్యూషన్స్ కోసం ఏపీలో జీసీసీ అభివృద్ధి చేయాలని ఆటోడెస్క్ సీఈఓ మైక్ హేలీని




ముఖ్యమంత్రి కోరారు. క్వాంటం టెక్నాలజికి అనుగుణంగా అమరావతిలో ఇన్నోవేషన్ అకాడెమీ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, రోబోటిక్స్ లెర్నింగ్ ల్యాబ్స్ ఏర్పాటు చేసి పాఠశాల విద్యార్థులకు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు సహకారం అందించాలని లెగో ఎడ్యుకేషన్ వైస్ ప్రెసిడెంట్ టామ్ హాల్ ను ముఖ్యమంత్రి కోరారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ తో కలిసి నూతన ఆవిష్కరణలను తీసుకురావటంతో పాటు విశాఖలో లెగోల్యాండ్ కల్చరల్ ఎక్స్ పీరియన్స్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని అన్నారు. ఏపీలో పౌరసేవలతో పాటు స్మార్ట్ గవర్నెన్సు అంశాల్లో ఏఐ సొల్యూషన్స్ అందించే అంశంపై క్వాంటెలా ఇంక్ చైర్మన్ శ్రీధర్ గధితో ముఖ్యమంత్రి చర్చలు జరిపారు. వరల్డ్ బ్యాంక్ గ్రూప్ డిజిటల్ ఏఐ రీజినల్ డైరెక్టర్ మహేష్ ఉత్తమ్ చందాని కూడా ముఖ్యమంత్రితో సమావేశం అయ్యారు.

**సమ్మిట్ లో ఏఐ సాంకేతికతను పరిశీలించిన సీఎం :** పారిశ్రామిక వేత్తలతో భేటీ అనంతరం భారత్ మండపంలో ఏర్పాటు చేసిన ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ లోని వివిధ స్టాళ్లను ముఖ్యమంత్రి చంద్రబాబు సందర్శించారు. ఎన్విడియా, నేయసా, టాటా, ఇంటెల్, మైక్రోసాఫ్ట్ సహా వివిధ సంస్థలు ఏర్పాటు చేసిన ప్రదర్శనను సీఎం ఆసక్తిగా తిలకించారు. వ్యవసాయం, వైద్యారోగ్యం, పరిశ్రమలు తదితర రంగాల్లో ఏఐ వినియోగం, వస్తున్న ఫలితాలకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఏఐ సమ్మిట్ లో టాటా సంస్థ ఏపీలో అమలు చేస్తున్న డిజిటల్ హెల్త్ రికార్డుల కార్యక్రమం సంజీవని, డిజిటల్ నెర్వ్ సెంటర్ ను ప్రదర్శించింది. రోబోటిక్స్ , ఏఐ డ్రివెన్ సేవలకు సంబంధించిన యూజ్ కేసెస్ ను సీఎం ఆసక్తిగా తెలుసుకున్నారు.


# 20 లక్షల ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు ఉచిత విద్యుత్

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు విద్యుత్ రంగమే మూల స్తంభమని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ అసెంబ్లీలో పేర్కొన్నారు. దేశంలో విద్యుత్ సంస్కరణలకు నాంది పలికిన నాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని తెలిపారు. ఆయన చేపట్టిన సంస్కరణల ఫలితంగానే సాంకేతిక రంగం అభివృద్ధి సాధ్యమైందన్నారు. 2014-19 కాలంలో అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే రాష్ట్రాన్ని మిగులు విద్యుత్ రాష్ట్రంగా నిలిపామని, అదే సమయంలో పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని 7 గిగావాట్లకు పెంచిన ఘనత ఆ ప్రభుత్వానిదని చెప్పారు.

2019-24 మధ్య కాలంలో విద్యుత్ వ్యవస్థ తీవ్ర ఆర్థిక ఒత్తిడిలో పడిందని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ విమర్శించారు. తొమ్మిది సార్లు విద్యుత్ చార్జీలు పెంచి, ట్రూ–అప్ చార్జీల పేరిట సుమారు రూ.30 వేల కోట్ల భారం ప్రజలపై మోపారని ఆరోపించారు. ప్రస్తుతం అప్పుల్లో కూరుకుపోయిన విద్యుత్ వ్యవస్థను కూటమి ప్రభుత్వం గాడిలో పెడుతోందని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వంలో పునరుత్పాదక ఇంధన రంగంలో పెట్టుబడులు పెట్టిన పారిశ్రామికవేత్తలను వైసీపీ నాయకులు రాష్ట్రం నుంచి తరిమికొట్టారని పేర్కొన్నారు. దీనిని అర్థం చేసుకున్న ప్రజలు గత ఎన్నికల్లో వారికి 11 సీట్లతో సమాధానం చెప్పారని పేర్కొన్నారు.

ఇతర రాష్ట్రాలతో పోల్చితే ఆంధ్రప్రదేశ్ 21,457 మెగావాట్ల ఇన్‌స్టాల్డ్ కెపాసిటీతో ముందు వరుసలో ఉందని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. అందులో 37 శాతం పునరుత్పాదక ఇంధన



వనరుల నుంచే ఉత్పత్తి అవుతోందన్నారు. ఇటీవల ఏపీజెన్కో 6 వేల మెగావాట్ల ఉత్పత్తితో రికార్డు స్థాయి సాధించిందని పేర్కొన్నారు. విద్యుత్ ఉత్పత్తి రికార్డు స్థాయిలో పెరగడంతో దేశంలో తొలిసారిగా 13 పైసలు ట్రూ డౌన్ చేసి వినియోగదారులకు ఉపశమనం కల్పించామని చెప్పారు. యూనిట్ కొనుగోలు ధరను రూ.7.71 నుంచి రూ.6.35కు తగ్గించడం ద్వారా 2025-26 ఆర్థిక సంవత్సరంలో అదనంగా రూ.340 కోట్లు, 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ.550 కోట్లు ఆదా సాధించామని వెల్లడించారు.

ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ బడ్జెట్‌లో రూ.13 వేల కోట్లు విద్యుత్ సబ్సిడీకి కేటాయించామని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. 22 లక్షల మంది రైతులకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, వ్యవసాయ, అనుబంధ రంగాలకు రోజుకు 9 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని చెప్పారు. అన్ని వర్గాల వినియోగదారులకు 24 గంటల నిరంతరాయ విద్యుత్ అందిస్తున్నామని వివరించారు. ఆక్వా రైతులకు యూనిట్‌కు రూ.1.50కే విద్యుత్ అందిస్తున్నామని, 20 లక్షల ఎస్సీ, ఎస్టీ వినియోగదారులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అమలు చేస్తున్నామని తెలిపారు. చేనేత, దోభీ, సెలూన్లకు విద్యుత్ సబ్సిడీ అందిస్తున్నామని వివరించారు. ఏప్రిల్ 1 నుంచి హ్యాండ్లూమ్‌కు 200 యూనిట్లు, పవర్ లూమ్‌కు 500 యూనిట్లు ఉచితంగా అందిస్తామని స్పష్టం చేశారు. ఎస్సీ, ఎస్టీలకు 100 శాతం సబ్సిడీతో పీఎం సూర్యఘర్ పథకాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు.

ఏపీ ట్రాన్స్‌కో ద్వారా గ్రిడ్ ను బలోపేతం చేస్తున్నామని మంత్రి గొట్టిపాటి చెప్పారు. రాష్ట్రంలో 378 ఈహెచ్‌టీ సబ్ స్టేషన్లు, 71,549 ఎంవిఏ సామర్థ్యం, 33,000 కి.మీ పైగా ట్రాన్స్‌మిషన్ లైన్లు ఉన్నాయని వివరించారు. 950 సర్క్యూట్ కిలోమీటర్ల లైన్ల చార్జింగ్ ద్వారా గ్రిడ్ కనెక్టివిటీ మెరుగుపడిందని తెలిపారు. 2000 మెగావాట్ సామర్థ్యంతో బ్యాటరీ ఎనర్జీ నిల్వ వ్యవస్థ ప్రాజెక్టుకు అనుమతి లభించిందని, దేశంలోనే అత్యల్ప టారిఫ్‌తో ఇది అమలు అవుతోందని పేర్కొన్నారు. విద్యుత్ రంగాన్ని సమగ్రంగా పునరుద్ధరిస్తూ, పునరుత్పాదక ఇంధన విస్తరణతో భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని కూటమి ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతోందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు.

# గుంతల మయం కొండపాటూరు రోడ్డు మార్గం

**కాకుమాను, (జర్నలిస్ట్ ఫైల్ ):** ఉమ్మడి గుంటూరు జిల్లాలో ప్రసిద్ధి గాంచిన స్వయం భూ శ్రీ పోలేరమ్మ దేవస్థానం గల కొండపాటూరు గ్రామానికి వెళ్లే రహదారులు అధ్వానంగా తయారై తీవ్ర అసౌకర్యానికి గురి చేస్తున్నాయి. కాకుమాను మండలంలోని కొండపాటూరు పోలేరమ్మ తిరునాళ్లు సమీపిస్తున్నప్పటికీ రహదారుల దుస్థితిని మెరుగుపరిచే పరిస్థితులు లేకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కొండపాటూరు నుంచి కాకుమాను,కొండపాటూరు నుండి అప్పాపురం వెళ్లే రహదారులు గోతులుపడి అధ్వానంగా తయారయ్యాయి. పోలేరమ్మ దేవస్థానాన్ని సందర్శించుకునేందుకు వాహనాల్లో వచ్చే ఇతర ప్రాంతాల భక్తులు ఈ రహదారుల్లో నరకయాతనకు గురవుతున్నారు. అలాగే ప్రయివేటు పాఠశాలలకు, ఇంజినీరింగ్ కళాశాలలకు విద్యార్థులను తీసుకు వెళ్లి, తీసుకు వచ్చే బస్సులు ఈ గతుకుల రహదారుల్లో తరచూ మరమ్మతులకు గురవుతున్నాయి. అప్పాపురం వెళ్లే రహదారిలో కార్ల బంపర్లకు రోడ్డు మధ్యలో ఉండే గుట్టలు తగిలి



దెబ్బతింటున్నాయి. ప్రతి నిత్యం తిరిగే ట్రాక్టర్లు, పొలాలకు వేసుకుని వెళ్లే ద్విచక్రవాహనాలు ఈ గుంతలు, మిట్టలు దాటుకుంటూ పోవాలంటే నరకప్రాయంగా ఉందని వాహన చోదకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా అప్పాపురం వైపు వెళ్ళు రోడ్డు లో అడుగున్నర లోతు గాడులు తేలిన రోడ్డులో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. సహజంగా పోలేరమ్మ తిరునాళ్ల సందర్భంగా ఇటు అప్పాపురం, అటు కాకుమాను రోడ్లు మరమ్మతులు చేస్తారు. అప్పాపురం రోడ్డు పని అసలు చేయకపోగా, గత ఏడాది కాకుమాను రోడ్డు పనులు తూతూ మంత్రంలా చేసి చేతులు దులిపేసుకున్నారు. దీంతో కాకుమాను రోడ్డు ఎత్తు పల్లాలతో వాహనదారులకు ఇబ్బందులు కలిగిస్తోంది. ఈదారిలో రాత్రి ప్రయాణాలు చేసేవారు ప్రమాదాలకు గురవుతున్నారు. గతంలో వాహనాల ప్రమాదాలు జరిగిన సంఘటనలు ఉన్నాయి. గుంటూరు, పొన్నూరు నుంచి వచ్చే బస్సులు కూడా ఈ గుంతల రోడ్డులో ప్రయాణించి మర్మతులకు గురవుతున్నాయి. ఇటువంటి రహదారుల్లో ప్రతిరోజు వచ్చే ఉద్యోగులు, ఉపాధ్యాయులు కూడా తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రతి రోజు వందలాది వాహనాలు తిరిగే కొండపాటూరు– కాకుమాను రహదారిని డబుల్ రోడ్డుగా మార్చే ప్రతిపాదన ఆచరణలోకి రావడం లేదు. ఇటీవల కొండపాటూరు వచ్చిన ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులకు అధ్వాన్నంగా తయారైన కాకుమాను, అప్పాపురం రహదారులను బాగు చేయించాలని గ్రామ పెద్దలు సైతం విన్నవించారు. ఈ నేపథ్యంలో సంబంధిత జిల్లా పరిషత్ అధికారులు సత్వర చర్యలు తీసుకుని ఈ రెండు రహదారులను బాగు చేయించాలని ప్రజలు, ప్రయాణికులు కోరుతున్నారు.

# ప్రజల ఆస్తుల రక్షణే ధ్యేయంగా రెవెన్యూ వ్యవస్థలో సంస్కరణలు



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** శాసనసభలో శుక్రవారం రెవెన్యూ, రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్స్, విపత్తు నిర్వహణ పద్దు కింద రూ. 3,867.53 కోట్ల బడ్జెట్ కేటాయింపులను రాష్ట్ర రెవెన్యూ శాఖా మంత్రి అనగాన సత్యప్రసాద్ ప్రతిపాదించారు. ఈ సందర్భంగా బడ్జెట్ కేటాయింపులపై జరిగిన చర్చలో మంత్రి అనగాని మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన పాపాలను ఇప్పటికీ కడుగుతూ ఉన్నామని చెప్పారు. గత ప్రభుత్వ కాలంలో వైసీపీ నేతలు ప్రభుత్వ, ప్రజల భూములను కబళించారని అన్నారు. రీ సర్వే, ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ ను అడ్డం పెట్టుకొని లక్షా 75 వేల ఎకరాలను కాజేయలని ప్రయత్నించారని విమర్శించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెవెన్యూ వ్యవస్థలో పూర్తి స్థాయి సంస్కరణలు తీసుకొచ్చి ప్రజల ఆస్తులకు రక్షణ కల్పిస్తున్నామని చెప్పారు. సర్వే, రెవెన్యూ, రిజిస్ట్రేషన్ శాఖలను ఒకే డిజిటల్ వ్యవస్థలో కలిపి.. ట్యాంపర్ చేయడానికి వీలులేకుండా బ్లాక్‌చైన్ టెక్నాలజీతో భూమి రికార్డులను భద్రంగా ఉంచుతున్నామన్నారు. పాత రెవెన్యూ రికార్డులను అత్యాధునిక టెక్నాలజీతో స్కాన్ చేసి, సురక్షిత మరియు శాశ్వత డిజిటల్ గుర్తింపుతో భద్రపరుస్తున్నామని, దీంతో ఫైల్ పోయింది అనే సమస్య ఉండదని, బ్లాక్ చైన్ టెక్నాలజీ ద్వారా లిటిగేషన్ సమస్యలను కూడా తగ్గుతాయని చెప్పారు. వెబ్‌ల్యాండ్‌లో ఉన్న పాత పొరపాట్లను సరిచేసే ప్రత్యేక కార్యక్రమం చేపట్టామని, దీని వల్ల విశ్వసనీయ, ఖచ్చితమైన, వివాదాలకు ఆస్కారం లేని భూ రికార్డులు సిద్ధమవుతాయని చెప్పారు. ప్రతి వారం జిల్లా స్థాయిలో రెవెన్యూ క్లినిక్స్ నిర్వహించి రెవెన్యూ అధికారులందరినీ ఒకే వేదికపైకి తీసుకువచ్చి అక్కడికక్కడే ప్రజల ఫిర్యాదులను వెంటనే పరిశీలించి పరిష్కరిస్తున్నామని చెప్పారు. కేసుల స్థితిని ఆన్లైన్‌లో తెలుసుకునేందుకు మరియు పర్యవేక్షించేందుకు ఆన్లైన్ రెవెన్యూ కోర్టు మేనేజ్‌మెంట్ సిస్టమ్ ప్రవేశపెట్టినట్లు చెప్పారు. గత ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి తన బొమ్మల పిచ్చితో తప్పులతో కూడిన నాసిరకం పట్టాదారు పాస్ పుస్తకాలు ఇచ్చారని మిమర్శించారు. తమ ప్రభుత్వం మాత్రం పట్టాదార్ పాస్‌బుక్ ముద్రించే ముందు వఖ్జ ద్వారా ప్రతి వ్యక్తి తన వివరాలను చెక్ చేసుకునే అవకాశం కల్పిస్తున్నామని, పొరపాట్లు ఉంటే గ్రామానికే వచ్చి సరిచేస్తారని, కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదని అన్నారు. రీ–సర్వే చేసిన గ్రామాల్లో రాజముద్రతో 15 రకాల రక్షణ అంశాలతో కూడిన పొరపాట్లు లేని పట్టాదార్ పాస్‌బుక్ అందిస్తున్నామని చెప్పారు. గత ప్రభుత్వ పాపాల కారణంగా పెరిగిపోయిన 22ఎ నిషేధిత జాబితా భూముల పరిష్కారానికి ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తామని చెప్పారు. 22ఎ జాబితా నుండి ప్రయివేట్ భూముల తొలగింపు సరళతరం చేసేలా అధికారాల బదలాయింపు చేశామన్నారు. ఈ జాబితా నుండి ప్రయివేట్ భూములు తొలగించే అధికారం ఆర్డీవోలకు అప్పగించామన్నారు. ఒక వేళ ఏదైనా భూమిని 22ఎ జాబితాలో చేర్చాలంటే ఆ పట్టాదారునికి రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా గానీ, ఈ కేవైసీ ద్వారా గానీ నోటీసులు తప్పనిసరిగా ఇవ్వాలన్నారు. ఆ తర్వాత కచ్చితమైన విచారణ చేసి సరైన కారణాలతో ఉత్తర్వులు ఇవ్వాలని చెప్పారు. తాను అధికారులతో ప్రత్యేక సమావేశాలు పెట్టి జిల్లాల్లో ప్రత్యేక డ్రైవ్ లు పెట్టి సామాన్యులకు నష్టం లేకుండా 22ఎ భూముల సమస్యలను పరిష్కరిస్తామని చెప్పారు. పదేళ్లకు పూర్వం అసైన్ చేసిన ఇంటి స్థలాలన్నింటికీ కన్వేయన్స్ డీడీలు ఇస్తామని, ఇక వాటిపై వారికి పూర్తి హక్కులు లభిస్తాయని చెప్పారు. ఇనాం భూములపై జీవోఎం త్వరలోనే పరిష్కారాన్ని చూపుతుందని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు.

# ఢిల్లీ ఏఐ సదస్సులో కాంగ్రెస్ ప్రవర్తనపై బీజేపీ ఆగ్రహం




**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్):** ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కృత్రిమ మేధస్సు ప్రపంచ సదస్సులో కాంగ్రెస్ కార్యకర్తలు కలకలం రేపడం దేశ ప్రతిష్టకు భంగమని బీజేపీ ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి విమర్శించారు. విజయవాడలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, వివిధ దేశాల ప్రతినిధులు, అంతర్జాతీయ సాంకేతిక రంగ ప్రముఖులు పాల్గొన్న వేదికపై నిరసన ప్రదర్శించడం శోచనీయమన్నారు. గూగుల్ ప్రధాన కార్యనిర్వాహణ అధికారి సుందర్ పిచాయ్ వంటి ప్రముఖుల సమక్షంలో జరిగిన ఈ ఘటన దేశ గౌరవాన్ని దెబ్బతీసే ప్రయత్నమని పేర్కొన్నారు.

ప్రతినిధుల ముసుగులో లోపలికి చొరబడి భారత్––అమెరికా వాణిజ్య ఒప్పందానికి వ్యతిరేకంగా వస్త్రాలు విప్పి నినాదాలు చేయడం బాధాకరమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ రాజకీయ లాభాల కోసం దేశ ప్రతిష్టను పణంగా పెడుతున్నారని ఆరోపించారు. ఇటువంటి చర్యలతో దేశ ప్రగతి ఆగదని, భారత్‌ను విశ్వగురువుగా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతుందని స్పష్టం చేశారు.

# గిరిజన ప్రాంతాల్లో 5 మల్టీ స్పెషాల్టీ ఆసుపత్రులు



(మొదటి పేజీ తరువాయి)

వేగంగా జరగలేదన్నారు. గత ప్రభుత్వం సీతంపేట మల్టీ స్పెషాల్టీ ఆసుపత్రి భవన నిర్మాణాలకు రూ. 12 కోట్లు ఖర్చుపెట్టగా కూటమి ప్రభుత్వం ఆదనంగా రూ. 15 కోట్లు ఖర్చు పెట్టిందని తెలిపారు. మిగిలిన రూ. 11 కోట్లతో నిర్మాణాలను వచ్చే జూన్ నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు దోర్నాల మల్టీ స్పెషాల్టీ ఆసుపత్రి భవనాన్ని జులై, మిగిలిన ఆసుపత్రుల నిర్మాణాలను ఈ ఏడాది చివరి నాటికి పూర్తిచేస్తామని తెలిపారు.

**ఓపీ/ఐపీ సేవలు పెరుగుతున్నాయ్!** : సెకండరీ ఆసుపత్రు (ఏరియా, సీహెచ్సీ, జిల్లా)ల్లో డాక్టర్ల కొరత 2028 నాటికి తీరుతుందని మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. గత ప్రభుత్వం జీరో వెకెన్సీ ప్రకారం వైద్యుల పోస్టులు భర్తీ చేయడంలో విఫలమైందన్నారు. కూటమి ప్రభుత్వం ఇప్పటివరకు సెకండరీ ఆసుపతుల్లో 300 వైద్యుల పోస్టులను నేరుగా భర్తీ చేసిందని, ఇన్సర్వీస్, సీనియర్ రెసిడెంటు కేటగిరీల్లో అదనంగా 600 మంది వైద్యులు వచ్చారన్నారు. 2028 నాటికి సెకండరీ ఆసుపత్రుల్లో డాక్టర్ల కొరత లేకుండా చర్యలు చేబడుతున్నామని తెలిపారు. సీతంపేట ఆసుపత్రిలో 24కుగాను 21 మంది వైద్యులు ఉన్నారని తెలిపారు. వైద్యుల పోస్టుల భర్తీకి చర్యలు. తీసుకుంటూ అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన పరికరాలు/యంత్రాలను అందుబాటులోనికి తీసుకువస్తున్నందువల్ల ఓపీ/ ఐపీ సేవలు పెరుగుతున్నాయన్నారు. సీతంపేట ఆసుపత్రిలో 2023-24లో కంటే 2024-25లో ఓపీ సేవలు ఆరువేల వరకు పెరిగాయని తెలిపారు. సీతంపేటలో డయాలసిస్ అవసరాల కోసం ఇటీవల అదనంగా ఐదు పడకలు పెంచామని పేర్కొన్నారు.

## వైసీపీ హిందూ సమాజానికి క్షమాపణ చెప్పాలి



- **బీజేపీ ఎమ్మెల్యే డా. పార్థసారథి**

**విజయవాడ (జర్నలిస్ట్ ఫైల్)** : శాసనమండలిలో వైసీపీ సభ్యులు ప్రదర్శించిన తీరుపై బీజేపీ ఎమ్మెల్యే డా. పార్థసారథి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హిందువుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ప్రవర్తించిన వైసీపీ నేతలు హిందూ సమాజానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. విజయవాడలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

వెంకటేశ్వర స్వామి చిత్రపటాలను రాజకీయ ప్లకార్డులుగా మార్చి, చెప్పులు వేసుకుని కెమెరాల ముందు ప్రదర్శించడం అమానుషమని ఆయన పేర్కొన్నారు. సభలోంచి వెళ్లేటప్పుడు స్వామివారి పటాలను అక్కడే పడేసి వెళ్లడం మరింత అవమానకరమని విమర్శించారు. రాజకీయ విభేదాలు సహజమని, కానీ హిందూ ధర్మాన్ని రాజకీయ ప్రయోజనాల కోసం వినియోగించడం అసహ్యాకరమని స్పష్టం చేశారు.

వైసీపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల ప్రవర్తనను ఏపీ ప్రజలు అసహ్యించుకుంటున్నారని, ఇలాంటి రాజకీయ సంస్కృతిని ప్రజలే తిరస్కరించారని అన్నారు. హిందూ వ్యతిరేక విధానాలకు గాను ప్రజలు వైసీపీని కేవలం 11 సీట్లకే పరిమితం చేసి కనీస ప్రతిపక్ష హోదా లేకుండా చేశారని వ్యాఖ్యానించారు.

కల్తీ జరిగిందని సిట్ పేర్కొన్న నేపథ్యంలో కూటమి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఆరోపణలను సమర్థించలేకపోతున్న వైసీపీ నేతలు చెంపలేసుకుని క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. "ఏదో చేయబోయి చేతులు కాల్చుకుంటున్నారు వైసీపీ నాయకులు" అంటూ తీవ్ర విమర్శలు గుప్పించారు.

ఈ పాత్రికేయుల సమావేశంలో బీజేపీ రాష్ట్ర మీడియా ఇంచార్జీ కిలారు దిలీప్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుడిసే దేవానంద్, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు పనతల సురేష్ పాల్గొన్నారు.

## బర్డ్ ఫ్లూ ఎవరికీ సోకలేదు



- **అనుమానిత నమూనాల పరీక్షల రిపోర్టులు నెగిటివ్ కలెక్టర్ల ఆధ్వర్యంలో నిరంతరం పర్యవేక్షణ**
- **కేంద్ర బృందం పర్యటన రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీరపాండియన్ వెల్లడి**

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్)** : చిత్తూరు, అన్నమయ్య, ఇతర జిల్లాల్లో ఎక్కడా కూడా మనుషులకు బర్డ్ ఫ్లూ వచ్చిన దాఖలాలు లేవని రాష్ట్ర వైద్య, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీరపాండియన్ వెల్లడించారు. చిత్తూరు జిల్లాలో ఓ యువకుడికి ఏవియన్ ఇన్ఫ్లూంజా (బర్డ్ ఫ్లూ ) సోకినట్లు జరుగుతున్న ప్రచారంలో ఎటువంటి వాస్తవం లేదని స్పష్టంచేశారు. సదరు వ్యక్తి నుంచి సేకరించిన నమూనాను వైరాలజీ ల్యాబ్లో పరీక్షించగా నెగిటివ్ అని రిపోర్టు వచ్చిందని తెలిపారు. దీనిపై ఎవరూ ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరంలేదని శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.

**కుటుంబ సభ్యుల నుంచి ఆరోగ్య వివరాల సేకరణ** : చిత్తూరు, అన్నమయ్య జిల్లాల్లో కోళ్లకు వచ్చిన బర్డ్ ఫ్లూ మనుషుల వరకు రాకుండా ఉండేందుకు వైద్య ఆరోగ్య శాఖ అవసరమైన అన్ని ముందస్తు చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. ప్రభావిత ప్రాంతాల్లోని కోళ్ల ఫారాల్లో పనిచేసే వారికి 'ఓసెల్టామివర్' మాత్రలను అందచేసినట్లు తెలిపారు అంతేకాకుండా ఎన్. 95 మాస్కులు, శానిటైజర్లు పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. లోతైన సర్వైలెన్స్లో భాగంగా క్షేత్రస్థాయిలోని పరిస్థితుల గురించి తెలుసుకునేందుకు సదరు ప్రభావిత గ్రామాల్లోని కుటుంబ సభ్యుల నుంచి వైద్య సిబ్బంది ఆరోగ్య వివరాలు సేకరించినట్లు వెల్లడించారు.

**ప్రభుత్వాల శాఖల పరస్పర సమన్వయం** : ఈ క్రమంలో అనుమానిత లక్షణాలు కలిగిన వారి నుంచి సేకరించిన నమూనాలను తిరుపతిలోని స్విమ్స్ ల్యాబ్లో పరీక్ష చేయించగా ఇప్పటివరకు వచ్చిన 54 రిపోర్టులూ నెగిటివ్ ఉన్నాయని తెలిపారు. ముందు జాగ్రత్తగా చిత్తూరు, మదనపల్లె పట్టణాల్లోని ఆసుపత్రుల్లో ప్రత్యేకంగా పడకలు సిద్ధం చేశామని తెలిపారు ఏవియన్ ఇన్ఫ్లూంజా అనేది పక్షులకు సంబందించినదని, నిర్దిష్ట ప్రమాణాలు పాటించి సరైన రీతిలో వండిన కోడి మాసం, గుడ్లు వినియోగం సురక్షితమేనని చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అధికారులు వర్చువల్ విధానంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో సమీక్షలు జరుపుతూ తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సర్వైలెన్స్ పటిష్టతపై సలహాలు, సూచనలు ఇస్తున్నారు. అంతేకాకుండా సదరు జిల్లాల కలెక్టర్ల ఆధ్వర్యంలో రెవెన్యూ, పంచాయతీ, వైద్య, ఆరోగ్య శాఖ, పోలీసు, ఇతర శాఖల అధికారులు సమన్వయంతో క్షేత్రస్థాయిలోని పరిస్థితులను గమనిస్తున్నారని తెలిపారు. ఢిల్లీ నుంచి వచ్చిన కేంద్ర బృందం జిల్లాల్లో పర్యటిస్తుందని పర్యటిస్తోశీదని వీరపాండియన్ వివరించారు.

# కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు తీర్మానం చేసి హైకోర్టుకు పంపాం



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్)** : రాష్ట్రంలో గత ప్రభుత్వ హాయం మొత్తం దుష్ట పరిపాలన చేశారని, అలాంటి పరిపాలన మళ్లీ రాకూడదని రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. శుక్రవారం అసెంబ్లీ ప్రశ్నోత్తరాల్లో ఆళ్లగడ్డ శాసనసభ్యురాలు భూమా అఖిలప్రియ మాట్లాడుతూ కర్నూలు లో హైకోర్టు బెంచి ఏర్పాటు, న్యాయశాఖలో ఖాళీల భర్తీ, కోర్టు భవనాల నిర్మాణం, మౌలిక సదుపాయాల కల్పన తదితర అంశాలపై అడిగిన ప్రశ్నలకు మంత్రి ఫరూక్ సమాధానం ఇచ్చారు. నంద్యాలలో చంద్రబాబును అరెస్టు చేసినప్పుడు అప్పటి ప్రభుత్వం లో పోలీసులు ఏకపక్షంగా వ్యవహరించిన తీరును మంత్రి ఫరూక్ వివరించారు. రాత్రి నుంచి ఉదయం తెల్లవారే దాకా పోలీసులు చంద్రబాబు బస చేసిన వాహనంపై శబ్దం చేస్తూ దారుణంగా వ్యవహరించారన్నారు. బీసీ జనార్దన్ రెడ్డి, అఖిల ప్రియ, గౌరు చరిత, గౌరు వెంకటరెడ్డి, జయ నాగేశ్వర్ రెడ్డి తో పాటు అక్కడ ఉన్న ముఖ్య నాయకులు అందరిని తీసుకెళ్లి ఇతర ప్రాంతాల్లోని పోలీస్ స్టేషన్లకు తరలించారని అన్నారు. అందర్నీ అరెస్ట్ చేశారని, సీనియర్ నని నన్ను ఒక్కడిని వదిలేశారని తనదైన శైలిలో మంత్రి ఫరూక్ చెప్పడంతో సభలోని సభ్యులు నవ్వులు చిందించారు.

**పాత సినిమాల్లో చూపించే వ్యాన్ ను తెచ్చారు** : తెల్లవారాక కూడా చంద్రబాబు ఉన్న వాహనంపై శబ్దం చేస్తుంటే.. తెల్లారింది.. ఆయన లేస్తాడు.. ఇంకా ఎందుకు కొడుతున్నారని చెప్పినప్పటికీ పట్టించుకోలేదని ఆనాటి పోలీసులు వ్యవహరించిన తీరును మంత్రి ఫరూక్ వెల్లడించారు. ఎస్పీ రఘువీరా రెడ్డి తన దగ్గరకు వచ్చి సార్.. మీరు సీనియర్.. మీ ఆరోగ్యం బాగుందా అని అడగడం.. ఇందుకు నా ఆరోగ్యం బాగుంది మహానుభావా.. నాకేమైంది బాగున్నాను అని తాను చెప్పానన్నారు. చంద్రబాబును తీసుకువెళ్లడానికి సినిమాల్లో చూపించే పాత వ్యాన్ ఒకదానిని తీసుకొచ్చారన్నారు. స్కిల్ డెవలప్మెంట్ కేసుకు సంబంధించి చంద్రబాబును జిల్లా కేంద్రమైన నంద్యాలలో స్థానికంగా మేజిస్ట్రేట్ ఎదుట ప్రవేశపెట్టమని చెప్పినప్పటికీ, దుర్మార్గంగా, కావాలనే, రాజమండ్రి కి తీసుకెళ్లడం జరిగిందని మంత్రి ఫరూక్ అప్పట్లో జరిగిన విషయాన్ని వెల్లడించారు. ఆ సమయంలో తాను ఒక్కడినే చంద్రబాబు దగ్గర ఉన్న సమయంలో, అదే సమయానికి కాల్వ శ్రీనివాసులు వచ్చారన్నారు. సార్ వెంట నన్ను వెళ్ళమంటావా.. అని అడుగుతున్న సమయంలో మా ఇద్దరి(ఫరూక్, కాల్వ శ్రీనివాసులు) కళ్ళల్లో నీళ్లు వచ్చాయని అన్నారు. రాత్రంతా మీరు ఉన్నారు.. సార్ వెంట నేను వెళ్తాను అంటూ కాల్వ శ్రీనివాసులు వెళ్లారని.. సభలో ఉన్న కాల్వ శ్రీనివాసులు వైపు చూస్తూ మంత్రి ఫరూక్ ఆనాటి దుష్ట పాలన తీరును సభలో వెల్లడించారు. హెలికాప్టర్ ను తెప్పించాలని చెప్పినా.. కావాలనే సీన్ చేసేందుకు గత ప్రభుత్వంలో దుష్టపాలన సాగిందని అన్నారు. అలాంటి పరిపాలన మళ్లీ రాకూడదన్నారు. స్కిల్ డెవలప్మెంట్ కేసులో ముఖ్యమంత్రి చంద్రబాబు పవిత్రంగా బయటకు వచ్చారని, నిజాయితీకి నిదర్శనమని మంత్రి ఫరూక్ సభ్యుల చప్పట్ల మధ్య పేర్కొన్నారు.

**హైకోర్టు బెంచ్, ఖాళీల భర్తీ, కోర్టు భవనాల నిర్మాణం, మౌలిక సదుపాయాల కల్పనకు కృషి** : లికర్నూలు లో హైకోర్టు బెంచ్ ఏర్పాటు విషయంపై, కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు క్యాబినెట్, అసెంబ్లీలో తీర్మానించి హైకోర్టు దృష్టికి తీసుకెళ్లామని రాష్ట్ర న్యాయ, మైనారిటీ శాఖల మంత్రి ఎన్ఎండి ఫరూక్ ప్రశ్నోత్తరాల్లో సమాధానం ఇచ్చారు. గత ఆర్థిక సంవత్సరంలో న్యాయ శాఖకు కేటాయించిన బడ్జెట్ లో 99.9 శాతం నిధులు మొత్తం ఖర్చు చేసినట్లు పేర్కొన్నారు. ప్రస్తుత బడ్జెట్ లో అదనంగా రూ. 130 కోట్లు కేటాయించమన్నారు. 2014 లో రాష్ట్రం విడిపోయాక కర్నూలు ను రాజధానిగా చేయాలని, రాయలసీమ ప్రాంతానికి చెందిన నాయకులంతా అడిగిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. అయితే అందరికీ సౌలభ్యంగా ఉండేందుకు అమరావతిని రాజధానిగా ఏర్పాటుచేసి, కర్నూల్ లో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు హామీ ఇవ్వడం జరిగిందన్నారు. న్యాయ రాజధాని పేరుతో గత ప్రభుత్వం రాయలసీమ ప్రజలను మభ్యపెట్టిందని మంత్రి ఫరూక్ విమర్శించారు. 2026-2027 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ లో రాష్ట్ర హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ కు రూ. 1352.49 కోట్లు కేటాయించగా, ఇందులో రూ. 180.5 కోట్లు మౌలిక సదుపాయాలకు, అడ్వకేట్ జనరల్ కార్యాలయానికి రూ. 22.54 కోట్లు, ఏపీ లీగల్ సర్వీసెస్ అథారిటీకి రూ. 48.65 కోట్లు, ఏపీ జ్యుడీషియల్ అకాడమీకి రూ. 8.37 కోట్లు కేటాయించడం జరిగిందని.. బడ్జెట్ ను ఆమోదించాలని సభాముఖంగా కోరుతున్నట్లు మంత్రి ఫరూక్ పేర్కొన్నారు. న్యాయశాఖలో అభివృద్ధి పనులకు సంబంధించి, ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించి అన్ని చర్యలను హైకోర్టు ఆదేశానుసారం ప్రణాళిక బద్ధంగా అమలు చేస్తామని మంత్రి ఫరూక్ ప్రశ్నోత్తరాల సమయంలో వివరించారు.

# రాష్ట్ర భవిష్యత్తును మార్చేలా రేర్ ఎర్త్ మినరల్ కారిడార్



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్)** : రాష్ట్ర భవిష్యత్తును సమగ్రంగా మార్చేలా మన ఖనిజ వనరుల్ని సద్వినియోగం చేసుకుంటామని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. శ్రీకాకుళం ఎమ్మెల్యే గుండు శంకరరావు అడిగిన ప్రశ్నకు అసెంబ్లీలో సమాధానమిచ్చారు. ఉత్తరాంధ్ర సహా సుమారు 970 కి.మీల మేర ఉన్న సముద్ర తీరంలో అపారమైన సహజ సంపద ఉందని, దాన్ని సద్వినియోగం చేసుకుంటే రాష్ట్రాన్ని అభివృద్ధిలో అగ్రస్థానంలో నిలిపే అవకాశం లభిస్తుందన్నారు. అటామిక్ మినరల్స్ డైరెక్టరేట్ ఫర్ ఎక్స్ ప్లోరేషన్ అండ్ రీసెర్చ్‌పై ఆధారపడి దాదాపు 102 మిలియన్ టన్నుల నిల్వలతో రాష్ట్ర ప్రభుత్వం 7,762 హెక్టార్లలో 8 బీచ్ శాండ్ కలిగి ఉన్న ప్రాంతాలను గుర్తించింది. ఈ ప్రాంతాలను ఏపీఎండీసీకి రిజర్వ్ చేసేలా కేంద్రానికి ప్రతిపాదనలు పంపించాం.

శ్రీకాకుళం జిల్లాకు సంబంధించి డిపార్ట్ మెంట్ ఆఫ్ అటామిక్ ఎనర్జీ, కేంద్ర గనుల మంత్రిత్వ శాఖ 97 మిలియన్ టన్నుల నిల్వతో గార మండలంలో 670 హెక్టార్లు, 239 హెక్టార్ల విస్తీర్ణంలో ఉన్న రెండు బీచ్ శాండ్ ప్రాంతాలను ఏపీఎండీసీకి మైనింగ్ లీజు మంజూరు చేయడానికి సిఫార్సు చేశాం. గార మండలంలో 909 హెక్టార్లకుపైగా ఏకీకృత లీజు కోసం ఏపీఎండీసీకి ఎల్వోఐ జారీ చేసింది. మిగిలిన ఆరు బీఎస్ఎం బేరింగ్ ప్రాంతాల్లో డిపార్ట్ మెంట్ ఆఫ్ అటామిక్ ఎనర్జీ ఇటీవల 41 మిలియన్ టన్నుల నిల్వలు, ఎచ్చెర్ల రణస్థలం గార మండలాల్లో మూడు బీఎస్ఎం బేరింగ్ ప్రాంతాలకు మైనింగ్ లీజులను మంజూరు చేయడానికి ఏపీఎండీసీని నామినేట్ చేసింది. చట్టబద్ధమైన అనుమతులు పొందే ప్రక్రియ కొనసాగుతోంది.

బీచ్ శాండ్ ఖనిజ నిక్షేపాలతో శ్రీకాకుళం జిల్లాలో అందుబాటులో ఉన్న 4 క్వారీ లీజులు క్వార్ట్జ్, బ్లాక్ గ్రానైట్, కలర్ గ్రానైట్, గ్రావెల్, రోడ్ మెటల్, బిల్డింగ్ స్టోన్ సహా మాంగనీస్ కోసం కాంపోజిట్ లైసెన్స్ కూడా అమలు చేయడం జరిగింది. శ్రీకాకుళం జిల్లాలో పేర్కొన్న ఖనిజాల కోసం 301 లీజులు 1359 హెక్టార్లు, మాంగనీస్ బ్లాక్ 152 హెక్టార్లలో విస్తరించి ఉంది.

రాష్ట్రంలో అత్యంత విలువైన బీచ్ శాండ్, రేర్ ఎర్త్ మినరల్స్ అందుబాటులో ఉన్నాయి. వాటిని సద్వినియోగం చేసుకోవడానికి ప్రయత్నిస్తున్నాం. గత ఐదు సంవత్సరాలు రాష్ట్రంలోని సహజ వనరుల్ని దోపిడీ కోసం వాడుకున్నారు. లీజు దారుల్ని బెదిరించి లాక్కున్నారు. పెనాల్టీలతో వేధింపులకు గురి చేశారు. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక లీజుదారులకు అండగా నిలుస్తూ.. అన్ని లీజుల్ని వినియోగంలోకి తీసుకొచ్చేలా చర్యలు తీసుకుంటున్నాం.

కేంద్ర ప్రభుత్వం తాజాగా క్రిటికల్ మినరల్ పార్కులు ఏర్పాటుకు అనుకూలంగా నిర్ణయం తీసుకుంది. ఆ మేరకు కారిడార్ల ఏర్పాటుకు బడ్జెట్ కేటాయింపులు కూడా చేశారు. మన దేశంలో విలువైన వనరులు ఉన్నప్పటికీ వాటిని ప్రాసెస్ చేసే వ్యవస్థ లేకుండా పోయింది. కానీ నేడు వాటిని ప్రాసెస్ చేసి వేల్యే యాడెడ్ పరిశ్రమల ఏర్పాటుపై ప్రత్యేకంగా రాష్ట్ర ప్రభుత్వం దృష్టి పెట్టింది. వనరుల్ని ఉత్పత్తి చేయడం కాకుండా.. ఇంటిగ్రేటెడ్ వేల్యూ చైన్ ఏర్పాటు ద్వారా రేర్ ఎర్త్ మినరల్స్ తయారీ వ్యవస్థకు కీలకంగా ఏపీని మార్చబోతున్నాం.

దేశవ్యాప్తంగా ఉన్న మోనోజైట్ నిల్వల్లో ఏపీలోనే 30 శాతానికి పైగా ఉన్నాయి. అయస్కాంతాల తయారీకి వినియోగించే నియోడైమియం, ప్రసియోడైమియం ఆధారమైన మోనోజైట్, ఏరోస్పేస్‌లో కీలక భూమిక పోషించే టైటానియం ఇల్మెనైట్, సిరామిక్స్ అండ్ న్యూక్లియర్ ఎనర్జీలో కీలకంగా ఉపయోగించే జిర్కాన్, పారిశ్రామిక రంగంలో ఉపయోగించే గార్నెట్ సిల్లిమనైట్ లాంటి ఖనిజాలు ఆంధ్రప్రదేశ్ తీరంలో అత్యంత కీలకంగా లభిస్తున్నాయి. మన సముద్ర తీరంలో లభించే సంపదను మన రాష్ట్ర అభివృద్ధికి, మన యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు సద్వినియోగం చేసుకునేలా ప్రణాళికలు రచిస్తున్నామని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.

# ప్లకార్డులుగా వేంకటేశ్వర స్వామి చిత్రాలు... బీజేపీ ఆగ్రహం



- **మహాపచారానికి ఒడిగట్టారని మండిపడ్డ బీజేపీ ముఖ్య అధికార ప్రతినిధి జయప్రకాష్**

**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్)** :శాసనమండలిలో శుక్రవారం చోటుచేసుకున్న ఘటన రాజకీయంగా దుమారం రేపింది. వైసీపీ ఎమ్మెల్సీలు చెప్పులు, బూట్లు ధరించి దేవుడి చిత్రాలతో నిరసన తెలపడం, అనంతరం వేంకటేశ్వర స్వామి చిత్రాలను టేబుల్‌పై విసిరివేసి బయటకు వెళ్లడంపై బీజేపీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది.

బీజేపీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి వల్లూరు జయప్రకాష్ నారాయణ మీడియాతో మాట్లాడుతూ ఈ ఘటనను తీవ్ర స్థాయిలో ఖండించారు. హిందూవుల ఆరాధ్య దైవం వేంకటేశ్వర స్వామి చిత్రాలను ప్లకార్డులుగా ఉపయోగించడం, చెప్పులు వేసుకుని సభలోకి తీసుకురావడం అనుచితమని విమర్శించారు . వేంకటేశ్వర స్వామి చిత్రాలను టేబుల్‌పై విసిరివేయడం మహాపచారమని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. దేవుడంటే భయం, నమ్మకం లేనట్లుగా వైసీపీ సభ్యుల ప్రవర్తన కనిపిస్తోందని అన్నారు. దేవుళ్ల పట్ల అపచారాలకు పాల్పడటం ద్వారా సమాజంలో విభేదాలు రేకెత్తించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ఇది ముమ్మాటికి హిందూ సమాజ మనోభావాలను దెబ్బతీసే చర్య అని అన్నారు . దేవుడిని రాజకీయాల్లోకి లాగడం సరైంది కాదని, మత విశ్వాసాలను రాజకీయ ప్రయోజనాల కోసం వినియోగించరాదని సూచించారు. ప్రజలను రెచ్చగొట్టే విధంగా వ్యవహరించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని తెలిపారు. హిందూ గౌరవం, విశ్వాసాలను దెబ్బతీసే చర్యలను ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ సమర్థించరని స్పష్టం చేశారు. ఈ విషయంలో వైసీపీ నేతలు క్షమాపణలు చెప్పాల్సిందేనని జయప్రకాష్ నారాయణ డిమాండ్ చేశారు.

## హద్దులు దాటిన వైసీపీ నిరసన... హిందువుల మనోభావాలపై దాడి



**విజయవాడ(జర్నలిస్ట్ ఫైల్)**: శాసనమండలిలో వైసీపీకి చెందిన ఎమ్మెల్సీలు వెంకటేశ్వర స్వామి చిత్రాలను ప్లకార్డులుగా ఉపయోగించడమే కాకుండా, సభ వాయిదా పడిన అనంతరం ఆ చిత్రాలను టేబుల్‌పై విసిరివేసిన ఘటనపై బీజేపీ రాష్ట్ర మీడియా ఇంచార్జీ కిలారు దిలీప్ తీవ్ర ఆక్షేపణ వ్యక్తం చేశారు. శుక్రవారం శాసనమండలిలో చోటుచేసుకున్న ఈ ఘటన హిందువుల మనోభావాలను దెబ్బతీసేదిగా ఉందని ఆయన మండిపడ్డారు.

వెంకటేశ్వరస్వామి చిత్రపటాన్ని ప్లకార్డులా ఉపయోగించడం మహాపచారమని, సభ వాయిదా పడగానే వైఎస్సార్సీపీ సభ్యులు ఆ చిత్రాలను నిర్లక్ష్యంగా టేబుల్‌పై పడేసి వెళ్లిపోవడం అత్యంత బాధాకరమని దిలీప్ పేర్కొన్నారు. శాసనమండలిలోనూ, అసెంబ్లీ బయట కూడా స్వామివారి ఫొటోలతో చెప్పులు, బూట్లు వేసుకుని ప్రవర్తించడం దారుణమని విమర్శించారు. చట్టసభ సాక్షిగా దేవుడి చిత్రాలను అవమానించడం హిందువుల మనోభావాలను దెబ్బతీసే చర్యగా అభివర్ణించిన ఆయన, హిందూ మతాన్ని రెచ్చగొట్టే విధంగా వైసీపీ సభ్యులు వ్యవహరించారని ధ్వజమెత్తారు. "వైసీపీ సభ్యులకు దేవుడంటే భయం, భక్తి లేవా?" అంటూ ప్రశ్నించారు. సంయమనం పాటించే కొద్దీ వైఎస్సార్సీపీ రెచ్చగొట్టే రాజకీయాలకు పాల్పడుతోందని ఆరోపించారు.

వెంకటేశ్వరస్వామి పట్ల తమ పార్టీ విధానం ఇదేనని వైసీపీ అధినేత వైఎస్ జగన్ చెప్పుతున్నారా? అని దిలీప్ నిలదీశారు. స్వామివారి చిత్రపటాన్ని నిర్లక్ష్యంగా విసిరేయడం తేలిగ్గా తీసుకునే విషయం కాదని స్పష్టం చేశారు.

హిందువుల మనోభావాలను దెబ్బతీసే ఇటువంటి చర్యలు సరికావని, ఈ ఘటనపై వైసీపీ ఎమ్మెల్సీలు బహిరంగ క్షమాపణలు చెప్పాలని బీజేపీ రాష్ట్ర మీడియా ఇంచార్జీ కిలారు దిలీప్ డిమాండ్ చేశారు.

## జాతీయ స్థాయి పోటీలలో విద్యార్థుల ప్రతిభ

**బ్రహ్మంగారిమఠం (జర్నలిస్ట్ ఫైల్)**:నవంబర్ లో జరిగిన నేషనల్ కలరింగ్ హ్యాండ్ రైటింగ్- 2025 పోటీలలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఈ పోటీల్లో డ్రాయింగ్ విభాగంలో ఇద్దరు విద్యార్థులకు బంగారు పథకం హ్యాండ్ రైటింగ్ విభాగంలో ఒక విద్యార్థికి బంగారు పథకం లభించింది డ్రాయింగ్ విభాగంలో ప్రతిభ కనబరచిన 54 మంది విద్యార్థులకు మరియు హ్యాండ్ రైటింగ్ విభాగంలో 24 మంది విద్యార్థులకు ప్రశంసా పత్రాలు లభించాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఉమా మహేష్ వైస్ ప్రిన్సిపాల్ ఓబులేషు మాట్లాడుతూ పాఠశాల ఆర్ట్ టీచర్ రమేష్ బాబు లైబ్రేరియన్ ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారని అనేక మంది విద్యార్థులకు ప్రశంసా పత్రాలు రావడం గొప్ప విషయం అన్నారు. ఈ పోటీలను నిర్వర్తించడంలో కృషి చేసిన ఆర్ట్ టీచర్ రమేష్ బాబు ప్రేమ్ కుమార్ లను ప్రశంస పత్రాలతో అభినందించారు. ఈ సందర్భంగా డ్రాయింగ్ విభాగంలో మెడల్ సాధించిన హర్ష వర్ధిక్ 5వ తరగతి విద్యార్థి రాజమౌళి 8వ తరగతి చేతి రాత విభాగంలో మెడల్ సాధించిన విద్యార్థి మహిదర్ లకు ప్రిన్సిపాల్ వైస్ ప్రిన్సిపాల్ మెడల్ లను అందించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ 'చిల్లర రాజకీయాలు' దేశానికి మచ్చ

- **గ్లోబల్ ఏఐ సమ్మిటులో కాంగ్రెస్ తీరు సిగ్గుచేటు**
- **ఏపీ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ ఆగ్రహం**



**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్)** : ఢిల్లీలో నిర్వహించిన ప్రతిష్టాత్మక గ్లోబల్ ఏఐ సమ్మిట్ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రదర్శించిన నిరసనపై ఆంధ్రప్రదేశ్ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశ ప్రతిష్టను ప్రపంచ వేదికపై దెబ్బతీసే విధంగా కాంగ్రెస్ వ్యవహరించిందని ఆయన విమర్శించారు.

ప్రపంచ సాంకేతిక రంగంలో భారత్ తన సత్తా చాటుకుంటున్న తరుణంలో, ఢిల్లీలోని భారత మండపం వేదికగా జరిగిన గ్లోబల్ ఏఐ సమ్మిట్‌లో వివిధ దేశాల ప్రతినిధులు, ప్రముఖ సంస్థల అధినేతలు పాల్గొన్నారు. గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ వంటి అంతర్జాతీయ దిగ్గజాల సమక్షంలో జరిగిన ఈ సదస్సు దేశానికి గర్వకారణమని మాధవ్ పేర్కొన్నారు.

అయితే, కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీ నాయకత్వంలో కొందరు కార్యకర్తలు డెలిగేట్ల ముసుగులో లోపలికి ప్రవేశించి, భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందానికి వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేయడం దురదృష్టకరమని ఆయన అభిప్రాయపడ్డారు. టీ-షర్టులు విప్పి ప్లకార్డులు ప్రదర్శిస్తూ నినాదాలు చేయడం ద్వారా సదస్సు వాతావరణాన్ని కలుషితం చేశారని ఆరోపించారు.

దేశం గ్లోబల్ టెక్ పవర్‌హౌస్‌గా ఎదగాలని ప్రయత్నిస్తుంటే, కాంగ్రెస్ పార్టీ వ్యవహారం దేశ ప్రయోజనాలకు విరుద్ధంగా ఉందని మాధవ్ విమర్శించారు. కేవలం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ను, బీజేపీ ప్రభుత్వాన్ని విమర్శించాలనే ఉద్దేశంతో దేశ గౌరవాన్ని పణంగా పెడుతున్నారని అన్నారు.

ప్రజాస్వామ్యంలో నిరసన హక్కు ఉన్నప్పటికీ, దేశ ప్రతిష్టను దెబ్బతీయడం సమంజసం కాదని ఆయన స్పష్టం చేశారు. ఇటువంటి 'చిల్లర రాజకీయాలు' దేశానికి మచ్చ తెస్తాయని వ్యాఖ్యానించారు.

భారతదేశాన్ని విశ్వగురువుగా తీర్చిదిద్దే దిశగా తమ ప్రయత్నాలు కొనసాగుతాయని, కాంగ్రెస్ చర్యలతో ఆ ప్రయాణం ఆగదని మాధవ్ తెలిపారు. దేశ ప్రయోజనాలే తమకు ప్రాధాన్యమని, రాజకీయ లాభాల కోసం జాతీయ గౌరవాన్ని దెబ్బతీయడం తగదని ఆయన హితవు పలికారు.

# గుంటూరు మిర్చి యార్డు పూర్వ వైభవం పునరుద్ధరణకు కట్టుబడి ఉన్నాం



**గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్)** :గుంటూరు, చేబ్రోలు హనుమయ్య గ్రౌండ్స్ లో నిర్వహించిన గుంటూరు మిర్చి యార్డు చైర్మన్ ఉ డైరెక్టర్ల ప్రమాణ స్వీకార మహోత్సవానికి గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముందు గుంటూరు పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని మిర్చి యార్డు డైరెక్టర్లు చంద్రగిరి బాబు, షేక్ ఖాదర్ బీ, దర్శనపు విజయమ్మ, బత్తుల జాన్ సైదా తదితరులు గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయం నుంచి భారీ ర్యాలీగా ప్రమాణ స్వీకార ప్రాంగణానికి చేరుకున్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ...లి ఆసియాలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన గుంటూరు మిర్చి యార్డు ప్రమాణ స్వీకారం జరగడం గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నూతన పాలక వర్గం రాకతో గుంటూరు మిర్చి యార్డు తన పూర్వ వైభవాన్ని తిరిగి సంతరించుకోవాలని ఆకాంక్షించారు. గత పాలకుల దుష్ప్రభావాల వల్ల రాష్ట్రవ్యాప్తంగా అనేక రంగాలు నష్టపోయినట్లు పేర్కొంటూ, మిర్చి యార్డు కూడా అవినీతి ఆరోపణలతో వార్తల్లో నిలిచిన పరిస్థితిని గుర్తుచేశారు. బస్తా నుంచి బస్తా సంచి వరకు అవకతవకలు చోటుచేసుకున్నాయని, రైతుల ఆనందాన్ని నింపాల్సిన మిర్చి యార్డు గతంలో రైతుల కన్నీళ్లు చూసిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రతి అంశంపై సమగ్ర దృష్టి సారించి, మంత్రి అచ్చెన్న నాయుడు కూలంకషంగా సమీక్షిస్తూ వ్యవస్థను గాడిలో పెట్టే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో కొత్త పాలక మండలి బాధ్యతలు స్వీకరించడం శుభపరిణామమని అన్నారు. మిర్చి యార్డు చైర్మన్ అ-ప్పారావు గారి నాయకత్వంలో, డైరెక్టర్ల సమిష్టి సహకారంతో యార్డును మరింత ప్రతిష్టాత్మకంగా అభివృద్ధి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. రైతుల కుటుంబాల్లో మళ్లీ ఆనందం, నమ్మకం నింపే విధంగా పారదర్శక పరిపాలన అందించాల్సిన బాధ్యత కొత్త కమిటీపై ఉందన్నారు. రైతుల సంక్షేమం, పారదర్శకత, అవినీతి రహిత పాలన అనే లక్ష్యాలతో మిర్చి యార్డును ముందుకు తీసుకెళ్లేందుకు తాను ఎల్లవేళలా పూర్తి సహకారం అందిస్తానని ఎమ్మెల్యే గళ్ళా మాధవి స్పష్టం చేశారు.

# ఆశయ సాధన వైపు సాగిపోండి

- రైజ్ ఆసరాతో ఆర్థిక సాధికారత దిశగా దూసుకెళ్లండి
- ఔత్సాహిక మహిళలకు కారు డ్రైవింగ్ శిక్షణ
- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ




**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 20 (జర్నలిస్ట్ ఫైల్)**

ఆర్థిక సాధికారతను సొంతం చేసుకుంటూ మహిళలు తమ కుటుంబాలను ఉన్నతంగా తీర్చిదిద్దుకునేందుకు రైజ్ ఆసరాతో ముందుకెళ్లాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. గురువారం ఇబ్రహీంపట్నం మండలం, గుంటుపల్లిలోని రూరల్ ఇంక్యుబేషన్ స్కిల్లింగ్ అండ్ ఆంత్రప్రెన్యూర్‌షిప్ సెంటర్ (రైజ్) ఆధ్వర్యంలో రవాణా శాఖ సహకారంతో ఔత్సాహిక మహిళలకు కారు డ్రైవింగ్ శిక్షణ కార్యక్రమాన్ని కలెక్టర్ లక్ష్మీశ ప్రారంభించారు. ఇప్పటికే రవాణా శాఖ నుంచి లెర్నింగ్ లైసెన్సు పొందిన మహిళలకు భవిష్యత్తులో సుస్థిర జీవనోపాధికి వీలుగా ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ మహిళలకు పూర్తిస్థాయిలో డ్రైవింగ్ శిక్షణ ఇవ్వడం జరుగుతుందని.. లైసెన్సు పొందిన అనంతరం ప్రభుత్వ పథకాలను అనుసంధానం చేస్తూ వాహనాలు సమకూర్చుకునేందుకు చేయూతనివ్వనున్నట్లు తెలిపారు. రైజ్ కేంద్రం ద్వారా నిరంతరం శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తూ గ్రామీణ మహిళల ఆర్థిక సాధికారతకు మార్గదర్శిగా నిలుస్తోందన్నారు. స్వయం ఉపాధి దిశగా ముందడుగు వేయాలనుకునే మహిళలకు సరైన మార్గనిర్దేశంతో పాటు శిక్షణ, మార్కెటింగ్ సహకారం అందిస్తూ వారి ఆలోచనలను విజయ ్వంతమైన వ్యాపారాలుగా మార్చేందుకు రైజ్ కేంద్రం కీలకపాత్ర పోషిస్తోందని కలెక్టర్ లక్ష్మీశ వివరించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ ఏ.ఎన్.వి. నాంచారరావు, ఆర్‌టీవో ప్రవీణ్, బ్లాక్ కోఆర్డినేటర్ శ్రీనివాసరావు, మేనేజర్ తేజస్విని తదితరులు పాల్గొన్నారు.



## కృష్ణారావుపాలెం సేంద్రియ మేళాకు పటిష్ట ఏర్పాట్లు

### ఎన్టీఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ

**ఎ.కొండూరు, ఫిబ్రవరి 20 (జర్నలిస్ట్ ఫైల్)**

ఈ నెల 21న ఎ.కొండూరు మండలం, కృష్ణారావుపాలెంలో భారీస్థాయిలో జిల్లాస్థాయి సేంద్రియ మేళా నిర్వహించనున్నామని..ఈ కార్యక్రమానికి పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎన్టీఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ తెలిపారు. గురువారం జేసీ ఇలక్కియ.. తిరువూరు ఆర్‌డీవో కె.మాధురితో కలిసి మేళా జరిగే ప్రాంతంలో ఏర్పాట్లపై సమన్వయ శాఖల అధికారులు, భాగస్వామ్య పక్షాలతో సమావేశమయ్యారు. శిక్షణ, అవగాహన కార్యక్రమాలు, స్టాళ్ల ఏర్పాటు, సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తుల ప్రదర్శన తదితరాలకు చేస్తున్న ఏర్పాట్లపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జేసీ ఇలక్కియ మాట్లాడుతూ రైతులు, వినియోగదారులు పెద్దఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. సేంద్రియ ఉత్పత్తులపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం, సేంద్రియ సాగుపై రైతులకు సామర్థ్య అభివృద్ధి, శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం లక్ష్యంగా జిల్లా ప్రకృతి వ్యవసాయ విభాగం ఆధ్వర్యంలో ఈ మేళాను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ మేళాలో సేంద్రియ ఉత్పత్తుల ప్రదర్శన, విక్రయ స్టాళ్లు ఉంటాయని, సేంద్రియ సాగుకు అవసరమైన ఉత్పాదితాలను కూడా ప్రదర్శించనున్నట్లు తెలిపారు. ప్రకృతి వ్యవసాయ రైతులు, వినియోగదారులు, సంస్థలను ఒకే వేదికపైకి తీసుకొచ్చే లక్ష్యంతో 22వ తేదీన విజయవాడ ఇందిరాగాంధీ మునిసిపల్ మైదానంలో ప్రకృతి వ్యవసాయ మేళాను నిర్వహించనున్నట్లు జాయింట్ కలెక్టర్ ఇలక్కియ తెలిపారు. కార్యక్రమంలో డీపీఎం వై.శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ సమావేశాలను వీక్షించిన విద్యార్థులు



**ఆగిరిపల్లి, ఫిబ్రవరి 20 (జర్నలిస్ట్ ఫైల్)**

ఆగిరిపల్లి మరియు నూజివీడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల విద్యార్థులకు అసెంబ్లీ సమావేశాల ప్రత్యక్ష వీక్షణ కల్పించే ఉద్దేశంతో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ప్రజాస్వామ్య వ్యవస్థపై అవగాహన పెంపొందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా ఆగిరిపల్లి మండల విద్యాశాఖ అధికారి–2 కొవ్వలి ఆనంద్ కుమార్, ఆదర్శ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు మక్కే, వేణుగోపాలరావు, నూజివీడు జిల్లా పరిషత్ బాయ్స్ పాఠశాల ఉపాధ్యాయులు రామకృష్ణ, జిల్లా పరిషత్ గర్ల్స్ పాఠశాల ఉపాధ్యాయురాలు పద్మజ రాణి తదితరులు విద్యార్థులతో కలిసి పాల్గొన్నారు.అనంతరం మంత్రి కొలుసు పార్థసారధి విద్యార్థులతో ముచ్చటించి పాఠశాలల్లో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అసెంబ్లీ సమావేశాలను వీక్షించడం ద్వారా పొందిన అనుభవాలు, ప్రయోజనాలపై విద్యార్థులను ప్రశ్నించి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు.పదవ తరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. అలాగే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అడవినెక్కలానికి కాంపౌండ్ వాల్ నిర్మాణం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎం. సురవరం ప్లే గ్రౌండ్ చదును చేయుటకు అవసరమైన నిధులు, చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## గ్రామ అభివృద్ధి రోడ్డు మార్గాలతో సాధ్యం

### లక్ష్మీ విక్టర్ బాబు



**ఆగిరిపల్లి, ఫిబ్రవరి 20 (జర్నలిస్ట్ ఫైల్)**

ఆగిరిపల్లి మండలం ఆగిరిపల్లి గ్రామంలోని 9వ మరియు 10వ వార్డుల్లో నూతన సీసీ రోడ్లను ప్రారంభించారు. గ్రామ అభివృద్ధికి మౌలిక సదుపాయాలు కీలకమని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో చౌటపల్లి లక్ష్మీ విక్టర్ బాబు, 10వ వార్డు సభ్యుడు చిమట చంటి, 11వ వార్డు సభ్యుడు రంగారావు, ఆగిరిపల్లి మండల తెలుగు యువత ప్రధాన కార్యదర్శి పవర్ గోపి తదితరులు పాల్గొని సీసీ రోడ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా లక్ష్మీ విక్టర్ బాబు మాట్లాడుతూ, మంత్రి కొలుసు పార్థసారథి నాయకత్వంలో గ్రామం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని తెలిపారు. గ్రామాల్లో రహదారి సదుపాయాల మెరుగుదలతో ప్రజల రాకపోకలు సులభమవుతాయని, అభివృద్ధికి బలమైన పునాది పడుతుందని పేర్కొన్నారు.

## సిపిఐ రాష్ట్ర సమితి సభ్యురాలిగా కందుకూరి స్వర్ణ



**రంపచోడవరం, ఫిబ్రవరి 20 (జర్నలిస్ట్ ఫైల్)**

కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర సమితి సభ్యురాలిగా పోలవరం జిల్లా ఎటపాక మండలం గన్నవరం గ్రామానికి చెందిన కందుకూరి స్వర్ణ ఎన్నికయ్యారు.ప్రజాసమస్యలపై నిరంతరం పోరాడే నాయకురాలిగా, గిరిజనుల ఆశాజ్యోతిగా స్వర్ణ కు ఈ ప్రాంతంలో మంచి గుర్తింపు ఉంది.ఇప్పటికే ఉపసర్పంచ్ గా,సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శిగా రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలిగా పార్టీకి విశేష సేవలందించారు.గిరిజనుల హక్కులు,భూ సమస్యలు, సంక్షేమ పథకాలు అమలులో స్వర్ణ చురుకైన పాత్ర పోషించారు.స్వర్ణ ఎంపికపై ఎటపాక మండలప్రజలు, పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

## గణపవరం తూర్పు చెరువు మరమ్మతులకు తాసిల్దార్‌కు రైతుల వినతి

**మైలవరం, ఫిబ్రవరి 20 (జర్నలిస్ట్ ఫైల్)**



మైలవరం మండలం గణపవరం తూర్పు చెరువుకు తుఫాను ప్రభావంతో ఏర్పడిన గండ్లు, కట్ట కోతలు, శిథిలమైన తూములు––షట్టర్ల మరమ్మతులకు తక్షణ చర్యలు తీసుకోవాలని గణపవరం ఆయకట్టు రైతులు తాసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రం సమర్పించారు.2024లో వచ్చిన తుఫాను కారణంగా చెరువు కట్టకు భారీ కోతపడి, పెద్ద గండ్లు ఏర్పడి కొట్టుకుపోయిందని రైతులు వివరించారు. చెరువు కళంగి చెవికట్టు విరిగిపోవడంతో పాటు తూములు, షట్టర్లు కూడా శిథిలావస్థలో ఉన్నాయని తెలిపారు. గ్రామానికి ఎత్తులో చెరువు ఉండటంతో రాబోయే రోజుల్లో భారీ వర్షాలు లేదా వరదలు వస్తే గ్రామ ప్రజలకు, రైతులకు ప్రమాదం సంభవించే అవకాశముందని ఆందోళన వ్యక్తం చేశారు.స్థానిక శాసనసభ్యుడు వసంత కృష్ణ ప్రసాద్ చొరవతో ఇరిగేషన్ శాఖ నిధులు మంజూరు చేసినట్లు తెలియజేస్తూ, ఆ నిధులను త్వరితగతిన వినియోగించి చెరువు పనులు పూర్తి చేయాలని ఎమ్మార్వో అబ్దుల్ దరియాకు రైతులు విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా, చెరువులో చేపలు ఉన్నాయనే కారణంతో కొందరు పనులకు అడ్డంకులు సృష్టిస్తున్నారని, దీనివల్ల గ్రామానికి ముప్పు పెరుగుతోందని రైతులు పేర్కొన్నారు. పనులు సజావుగా జరిగేలా చర్యలు తీసుకుని, భవిష్యత్తులో కట్ట తెగిపోకుండా శాశ్వత పరిష్కారం చూపాలని ఎమ్మార్వో, ఇరిగేషన్ అధికారులను కోరినట్లు తెలిపారు.

## ఆర్సీఎం చర్చి పునర్నిర్మాణానికి శంకుస్థాపన

**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 20 (జర్నలిస్ట్ ఫైల్)**



ఇబ్రహీంపట్నం మండలం కిలేశపురం గ్రామంలో ఆర్సీఎం చర్చి పునర్నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. ఇబ్రహీం పట్నం విచారణ గురువులు బెల్లంకొండ అనీల్ కుమార్ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమానికి రెవరెండ్ ఫాదర్ వి. సురేష్ బాబు (ప్రావిన్షియల్ సుపీరియర్) ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రత్యేక ప్రార్థనల అనంతరం పాత చర్చి ప్రాంగణంలో శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు నవధాన్యాలు, పసుపు, కుంకుమ సమర్పించి కొబ్బరికాయలు కొట్టి శుభారంభం చేశారు. సుమారు 60 ఏళ్ల క్రితం నిర్మించిన ఈ చర్చిలో ఆర్సీఎం సంఘస్తులు ఇప్పటి వరకు ప్రార్థనా కార్యక్రమాలు నిర్వహిస్తూ వచ్చారు. 1977 తుఫాన్ సమయంలో గ్రామంలోని పేదల పూరి పాకలు కూలిపోయినప్పుడు ఈ చర్చిలోనే గ్రామస్తులు ఆశ్రయం పొందిన విషయం స్థానికులు గుర్తుచేసుకున్నారు. పాత చర్చి స్థానంలో ఆధునిక సౌకర్యాలతో నూతన చర్చి నిర్మాణానికి సంఘస్తులు సంకల్పించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ధర్మానికి దక్కిన గౌరవం

### గన్నవరం సర్పంచ్‌గా నిడమర్తి సౌజన్య విజయం

**గన్నవరం, ఫిబ్రవరి 20 (జర్నలిస్ట్ ఫైల్)**



రాజకీయాల్లో మహిళా శక్తికి, పట్టుదలకు నిలువెత్తు రూపంగా నిలిచారు నిడమర్తి సౌజన్య . ఎన్నో సవాళ్లు, మరెన్నో విమర్శలను ఎదుర్కొంటూ, నిబద్ధతతో కూడిన ఆమె సంకల్పం చివరకు గన్నవరం గ్రామ సర్పంచ్ పీఠాన్ని కైవసం చేసుకునేలా చేసింది. ఈ విజయం కేవలం ఒక వ్యక్తిది కాదు, ప్రజాస్వామ్య విలువల కోసం ఆమె చేసిన న్యాయ పోరాటానికి దక్కిన ఫలితం. నిజాయితీతో కూడిన ప్రయాణంఎన్ని అడ్డంకులు ఎదురైనా వెనకడుగు వేయకుండా, సంయమనంతో వ్యవహరిస్తూ ఆమె సాగించిన పోరాటం నేడు అందరికీ ఆదర్శంగా నిలిచింది. సమాజంలో కొందరు ఎన్ని విమర్శలు చేసినా, వాటన్నింటినీ తన దృఢత్వంతో తిప్పికొట్టి, ప్రజాక్షేత్రంలో తన సత్తా చాటారు."సౌజన్య విజయం గన్నవరం అభివృద్ధికి నాంది. ఆమె పోరాట పటిమ, నిబద్ధత మా అందరికీ స్ఫూర్తిదాయకం.ఈ సందర్భంగా బిజెపి నాయకులు శేషుకుమార్ ఆమెకు తన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. రానున్న కాలంలో గన్నవరం గ్రామం ఆమె సారథ్యంలో అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని ఆకాంక్షించారు.

## సంస్థాగత బలోపేతం.. డిజిటల్ రుణాలకే ప్రాధాన్యం





- మెప్మా రాష్ట్ర స్థాయి ప్రాజెక్ట్ డైరెక్టర్ల సమావేశం

**తాడేపల్లి, ఫిబ్రవరి 20 (జర్నలిస్ట్ ఫైల్)**

పట్టణ పేదరిక నిర్మూలన లక్ష్యంగా పనిచేస్తున్న మెప్మా రాష్ట్ర స్థాయి ప్రాజెక్ట్ డైరెక్టర్ల సమావేశం తాడేపల్లిలోని మెప్మా ప్రధాన కార్యాలయంలో జరిగింది. సమావేశానికి మిషన్ డైరెక్టర్ వాకాటి కరుణ అధ్యక్షత వహించారు.సమావేశంలో ఆమె మాట్లాడుతూ, సంస్థాగత నిర్మాణం మరియు జీవనోపాధి కార్యక్రమాలు మెప్మా ప్రధాన దృష్టి అంశాలుగా కొనసాగుతాయని స్పష్టం చేశారు. మొబైల్ పద్ధతిలో లెక్కల నిర్వహణను అమలు చేయడం, త్వరలో ప్రారంభం కానున్న "మన డబ్బులు –– మన లెక్కలు" కార్యక్రమం ద్వారా స్వయం సహాయక సంఘాల ఆర్థిక లావాదేవీలు పారదర్శకంగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి అన్ని రుణాలు ఆన్‌లైన్ వేదిక ద్వారానే మంజూరు చేయబడతాయని, డిజిటల్ రీతిలోనే తిరిగి చెల్లింపులు స్వీకరించబడతాయని వెల్లడించారు. స్వయం సహాయక సంఘాల సమావేశాలు క్రమం తప్పకుండా నిర్వహించి, ముఖ గుర్తింపు హాజరు విధానం మరియు స్థిర ప్రదేశాల గుర్తింపు పద్ధతుల ద్వారా పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రాజెక్ట్ డైరెక్టర్లు స్వయంగా పాల్గొని బాధ్యుల చురుకైన భాగస్వామ్యాన్ని నిర్ధారించాలని సూచించారు.

### మార్చి 31లోపు సభ్యుల నమోదు పూర్తి...

2026 మార్చి 31లోపు సభ్యుల నమోదు ప్రక్రియను ఎలాంటి పునరావృతం లేకుండా పూర్తి చేయాలని, ఏకీకృత సంఘాల డేటా భాండాగారాన్ని నిర్వహించాలని ఆదేశించారు. లెక్కల తనిఖీలు, పొదుపులు, రుణాల వివరాలు సమయానికి నవీకరించాల్సిందిగా సూచించారు. జిల్లాల వారీగా సంస్థాగత నిర్మాణం, బ్యాంకు అనుసంధానం, వీధి వ్యాపారుల పథకాలు పీఎం స్వనిధి ప్రేరణ సఖి, రవాణా ఆధారిత ఉపాధి కార్యక్రమాల పురోగతిపై సమీక్షించారు. మహిళా ఆకాశం నమోదు, లెక్కల నిర్వహణ పురోగతి, గృహ సర్వేలు, సమాచార నివేదికలు, సూక్ష్మ రుణ ప్రణాళికలు, బ్యాంకు లక్ష్యాలు, మార్కెట్ ప్రతిపాదనలపై వివరాలు సమర్పించారు. అదనపు మిషన్ డైరెక్టర్ మాట్లాడుతూ గృహ నిర్మాణ రుణ దరఖాస్తులు, స్వయం ఉపాధి రుణ ఆమోదాలు వేగవంతం చేయాలని, డిజిటల్ లావాదేవీలను విస్తరించాలని సూచించారు. జిల్లాల్లో క్రమం తప్పకుండా సమీక్షలు నిర్వహించి లోపాలపై తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో రాష్ట్రంలోని అన్ని ప్రాజెక్ట్ డైరెక్టర్లు, అదనపు మిషన్ డైరెక్టర్, రాష్ట్ర మిషన్ మేనేజర్లు మరియు ప్రధాన కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## భార్య,కుమారుడు అదృశ్యం వాచ్‌మన్ ఫిర్యాదుతో కేసు నమోదు



(జర్నలిస్ట్ ఫైల్) ప్రతినిధి మహేశ్వరం ఫిబ్రవరి 20 : మహేశ్వరం మండల పరిధిలో భార్య,కుమారుడు అదృశ్యమైన ఘటన వెలుగులోకి వచ్చింది.సర్దర్ నగర్ గేట్ సమీపంలోని సెబోస్ ట్రాంక్విల్ ఫామ్‌లో వాచ్‌మన్‌గా పనిచేస్తున్న మొహమ్మద్ షఫీ (27) పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఫిర్యాదు వివరాల ప్రకారం,ఒక సంవత్సరం క్రితం జీవనోపాధి కోసం మయన్మార్ నుంచి వచ్చిన షఫీ తన భార్య రషీదా ఖాటూన్ (24), రెండేళ్ల కుమారుడు మొహమ్మద్ యాసీన్ అర్ఫత్‌తో కలిసి సర్దర్ నగర్‌లో నివసిస్తూ పనిచేస్తున్నారు.ఈ నెల 17వ తేదీ ఉదయం 11 గంటల సమయంలో రంజాన్ పండుగకు సంబంధించిన సరుకులు కొనుగోలు చేయడానికి షాహీన్ నగర్‌కు వెళ్లిన షఫీ, మధ్యాహ్నం 1.30 గంటలకు గదికి తిరిగి వచ్చాడు.అయితే గదిలో భార్య, కుమారుడు కనిపించలేదు. భార్య మొబైల్ ఫోన్ (నెం. 7013947084) స్విచ్ ఆఫ్‌లో ఉండటంతో అనుమానం కలిగింది.చుట్టుపక్కల ప్రాంతాలు,బంధువుల వద్ద వెతికినా ఎటువంటి సమాచారం లభించకపోవడంతో పోలీసులను ఆశ్రయించాడు.అదృశ్యమైన మహిళ రషీదా ఖాటూన్ ఎత్తు సుమారు 5 అడుగులు, బెంగాలీ భాష మాత్రమే మాట్లాడగలదని తెలిపారు.ఫిర్యాదు ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## నేలకొండపల్లి లో ఘనంగా బిఆర్ ఎస్ మండల అధ్యక్షులు వున్నం బ్రహ్మయ్య జన్మదిన వేడుకలు





నేలకొండపల్లి, ఫిబ్రవరి 20 (జర్నలిస్ట్ ఫైల్): నేలకొండపల్లి మండల కేంద్రంలో గురువారం బిఆర్ ఎస్ మండల అధ్యక్షులు ఉన్నం బ్రహ్మయ్య జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. తొలుత బిఆర్ ఎస్ పార్టీ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రభుత్వ దవఖానాలో రోగులకు పండ్లు, బిస్కెట్లు బిఆర్ ఎస్ పార్టీ యూత్ నాయకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు బ్రహ్మయ్య సంపూర్ణ ఆయురారోగ్యాలతో భగవంతుని ఆశీస్సులతో సంతోషంగా ఉండాలని దీవించారు. ఈ కార్యక్రమంలో మండల సెక్రెటరీ ఎన్నబోయిన శ్రీను, మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి, టౌన్ అధ్యక్షులు గడ్డం లక్ష్మయ్య, టౌన్ సెక్రటరీ ఎండి వాజీద్, కుంద శ్రీను, సోషల్ మీడియా అధ్యక్షులు మాదాసు ఆదాం, శ్రీకాంత్, కనక ప్రసాద్,శీలం దుర్గ, దాసరి ఉదయ్, ఎస్.కె హుస్సేన్, కే వెంకటేష్, యువత నాయకులు, మండల నాయకులు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## 17వ శతాబ్దపు గొప్ప యోధుడు మరియు పరిపాలనా దక్షుడు ఛత్రపతి శివాజీ

ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి

కొందుర్గులో ఛత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో కబడ్డీ టోర్నమెంట్

కబడ్డీ టోర్నమెంట్ ని ప్రారంభించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

క్రీడాకారులకు మొదటి బహుమతి క్రింద 50.000 ఇస్తానని హామీ ఇచ్చిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి



షాద్నగర్ నియోజకవర్గం ఫిబ్రవరి 20 (జర్నలిస్ట్ ఫైల్) : పరాయి పాలన నుండి ప్రజలను విముక్తి చేసి,స్వీయ పరిపాలన అందించాలనే లక్ష్యంతో మరాఠా సామ్రాజ్యాన్ని స్థాపించిన 17వ శతాబ్దపు గొప్ప యోధుడు మరియు పరిపాలనా దక్షుడు ఛత్రపతి శివాజీ అని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అన్నారు.కొందుర్గు మండల కేంద్రంలో ఛత్రపతి శివాజీ జయంతి సందర్బంగా వారి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం ఛత్రపతి శివాజీ యూత్ కొందుర్గు వారి ఆధ్వర్యంలో 12వ రాష్ట్రస్థాయి ఓపెన్ టు ఆల్ రూరల్ కబడ్డీ టోర్నమెంట్ 2026ను స్థానిక మండల ప్రజా ప్రతినిధిలతో కలిసి ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్బంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీన ప్రాంతాలలో కబడ్డీ క్రీడది ప్రధమ స్థానమని ఈ టోర్నమెంట్ మొదటి బహుమతికి



అవసరమైన ప్రైజ్ మనీ రూపాయలు 50,000 అందిస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి రాజేష్ పటేల్,మజి జెడ్పిటిసి తనయుడు రామకృష్ణ,బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రవీందర్ రెడ్డి,దర్గ రాంచెంద్రయ్య,బాబురావు జగదీశ్ గౌడ్,కొందుర్గు సర్పంచ్ ప్రభాకర్,ఉపసర్పంచ్ చంద్రశేఖర్,ఉమెంతల్ సర్పంచ్ జ్యోతి శ్రీనివాస్ రెడ్డి,టేకులపల్లి సర్పంచ్ నర్సిమ,రేగడి చిల్కమర్రి సర్పంచ్ శ్వేతాశివ,శివాజీ యూత్ సభ్యులు,వార్డు మెంబెర్స్ వసూరి,నవీన్,లింగం సంజు, శ్రీకాంత్,క్రిష్ణ,జిల్లెడ్ చౌదరిగూడ మండలం సర్పంచ్లు రవీందర్ నాయక్, కన్న జంగయ్య,వార్డు సభ్యులు గాలిగూడెం శేఖర్,ఎదిరా నర్సింలు, పీర్జాపూర్ దశరథం,రమేష్, మాన్యనాయక్ చెన్నయ్య, మల్లేష్,కుమార్ బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ సిబ్బందితో సమీక్ష సమావేశం ఏర్పాటు



నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి భీంగల్ మున్సిపాలిటీ ఫిబ్రవరి 20 (జర్నలిస్ట్ ఫైల్) : భీంగల్ పట్టణంలోని మండల పరిషత్ అభివృద్ధి అధికారి సంతోష్ కుమార్ పంచాయతీ కార్యదర్శి మరియు ఉపాధి హామీ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇట్టి సమీక్షలో ఈ క్రింది అంశాలపై దిశా నిర్దేశం చేయడమైనది. వ్యవసాయ పనులు తగ్గుముఖం పట్టినందున ప్రతి గ్రామంలో ఉపాధి హామీ పనుల యొక్క వేగం పెంచాలని కనీసం ప్రతి గ్రామంలో 100 మంది కూలీలు పనిచేయలని ఆదేశించినారు. నర్సరీల నిర్వహణ సక్రమంగ నిర్వహించి ప్రజలకు ఉపయోగపడే మొక్కలను పెంచాలని తెలియజేసినారు. ఇందిరమ్మ ఇండ్ల పురోగతిపై సమీక్షించి పనులు వేగవంతం చేయాలని ఆదేశించడం అయినది. ఇంటి పన్ను వసూలు100% పూర్తి చేయలని మరియు ఇతర సిబ్బందిని వాడుకొని ఈ నెల చివరలో 100% అన్ని గ్రామలు పూర్తి కావాలని ఆదేశించడం అయినది. ఈ కార్యక్రమంలో ఏపీవో జీ నర్సయ్య ఎంపీఓ జావిద్ ఆలీ అన్ని గ్రామల పంచాయతీ కార్యదర్శులు మరియు ఉపాధి హామీ సిబ్బంది కారోబార్లు పాల్గొన్నారు

## ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహావిష్కరణ

### బిఆర్ఎస్ ఎమ్మెల్యే చింత ప్రభాకర్ తనయుడు చింత సాయినాథ్



సదాశివపేట ఫిబ్రవరి 20 (జర్నలిస్ట్ ఫైల్) : మండలం నగ్సన్‌పల్లి గ్రామంలో నిర్వహించిన ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహావిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు,ఎమ్మెల్యే చింత ప్రభాకర్ తనయుడు చింత సాయినాథ్ పాల్గొని, ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతరం ఛత్రపతి శివాజీ మహారాజ్ ని ఆదర్శంగా తీసుకుని, ఆయన ఆశయాలు మరియు సిద్ధాంతాల సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. అలాగే గ్రామ ప్రజలందరికీ ఛత్రపతి శివాజీ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పెద్ద గొల్ల ఆంజనేయులు, మండల యువత అధ్యక్షులు నరేష్ గౌడ్, వీరేశం, నగేష్, తోగర్‌పల్లి రాజు, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.



# పెంజర్ల గ్రామ పంచాయతీలో దారుణం..!

### గ్రామ పంచాయతీ 10 % భూమి అమ్మకానికి..

### పాలకుల ఫిర్యాదుతో వెలుగు చూసిన అక్రమాలు

### "సిల్వర్ ప్రైడ్" వెంచర్ లో రూ.1 కోటి విలువైన భూమికి ఎసరు

### అక్రమాలు చేసే వారిపై చర్యలు తీసుకోవాలనీ పెంజర్ల గ్రామ ఉపసర్పంచ్ శాంతన్ రెడ్డి డిమాండ్

### కదలిన గ్రామపంచాయతీ పాలకవర్గం

### రిజిస్ట్రేషన్ ఆపాలి అంటూ తహసిల్దార్ కు ఫిర్యాదు

### లేఅవుట్ మ్యాప్ ఏమార్చి రిజిస్ట్రేషన్ కు సిద్ధం




షాద్నగర్ నియోజకవర్గం ఫిబ్రవరి 20 (జర్నలిస్ట్ ఫైల్) : షాద్నగర్ నియోజకవర్గం పరిధిలో కొత్తూరు మండలం పెంజర్ల గ్రామంలో ఎన్నో ఏళ్ల క్రితం వెంచర్ చేసి అందులో 10% గ్రామపంచాయతీ స్థలాన్ని ప్రభుత్వానికి కేటాయించగా, సదరు విలువైన భూమిపై కొందరు అక్రమార్కులు కన్ను వేశారు. సందిట్లో సడే మీయగా వెంచర్ ప్లాన్ మార్చి ప్లాటుగా చూపించి దాదాపు 10 గుంటల పైచిలుకు భూమిని ప్లాట్లు చేసి అమ్మేందుకు రంగం సిద్ధం చేశారు. ఈ అక్రమాన్ని గమనించిన కొత్తూరు మండలం పెంజర్ల గ్రామ ఉపసర్పంచ్ మామిడి శాంతన్ రెడ్డి ఆధ్వర్యంలో పదిమంది గ్రామపంచాయతీ వార్డు సభ్యులు పెద్ద ఎత్తున మండల తహసిల్దార్ రవీందర్ రెడ్డికి గురువారం ఫిర్యాదు చేశారు. గ్రామపంచాయతీకి సంబంధించిన స్థలాన్ని తప్పుదారి పట్టించి అమ్ముకోవాలని చూస్తున్నారని దీనికి రిజిస్ట్రేషన్ కూడా సిద్ధమైందన్న సమాచారం తమ వద్ద పక్కాగా ఉండడంతో దీనిని అడ్డుకోవాలని గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ శాంతన్ రెడ్డి ఆధ్వర్యంలో పలువురు గ్రామ సభ్యులు ఫిర్యాదు చేశారు. గ్రామపంచాయతీ పాలకవర్గం రంగంలోకి దిగడంతో సెక్రటరీ గౌస్ సదరు వెంచర్ భూమిలో ప్లాటుగా మార్చిన వైనంపై పరిశీలించి పాలకవర్గం ఒత్తిడితో అక్కడ ప్రత్యేక సూచిక బోర్డును గ్రామపంచాయతీ స్థలంగా పాతించారు.

**ఇది చాలా దారుణం..**

సుమారు 12 గంటల గ్రామపంచాయతీ 10% స్థలం దాని విలువ కోటి రూపాయల పై మాట అని కొందరు ఇందులో కుట్ర చేసి సదరు భూమిని ఇతరులకు రిజిస్ట్రేషన్ చేసే విక్రయించేందుకు ఓ మాఫియా ప్రయత్నిస్తుందని గ్రామ ఉపసర్పంచ్ శాంతన్ రెడ్డి మీడియాకు ఫిర్యాదు చేశారు. తనతో పాటు గ్రామపంచాయతీ వార్డు సభ్యులు మామిడి భారతమ్మ, కాటం రమాదేవి, డి మహబూబ్ జి, కే వసంత చారి, రామునంట్ల రాములు, షేక్ హార్బల్, మంద మాధవి, ఏ మాధవి, శారద, గ్రామ కార్యదర్శి గౌస్, గ్రామ పెద్దలు మంద శీను, కావలి శేఖర్, వన్ని జంగయ్య, షమియోద్దీన్ తదితరులు కలిసి తహసిల్దార్ రవీందర్ రెడ్డి కి లికిత పూర్వక ఫిర్యాదు చేసినట్లు ఉపసర్పంచ్ శాంతన్ రెడ్డి తెలిపారు.

**లేఔట్ ప్లాన్ చేంజ్..**

సిల్వర్ ప్రైడ్ వెంచర్ లో పాత గ్రామపంచాయతీ రికార్డు ప్రకారం ఉన్న 10% భూమికి సంబంధించిన లేఔట్ పాత ప్లాన్ లో గ్రామపంచాయతీ స్థలంగా చూపించారని ఆ తర్వాత సృష్టించిన మరో




లేఔట్ కాపీలో కొత్తగా ప్లాట్లను చూపించి వాటిని విక్రయించేందుకు ల్యాండ్ మాఫియా స్కెచ్ వేసినట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగానే పక్క సమాచారాన్ని సేకరించిన గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ శాంతన్ రెడ్డి ఆధ్వర్యంలో పదిమంది వార్డు సభ్యులు మెజార్టీ పాలకవర్గం ఇప్పుడు ఫిర్యాదుకు సిద్ధమైంది. సంబంధిత స్థలంలో సూచిక బోర్డులు పాతించారు. దీనిపై మరింత పక్క సమాచారంతో ఎవరు చేశారు? ఎందుకు చేశారు? త్వరలోనే మీ ముందుకు..

# పీఎం శ్రీ పాఠశాలలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలి

### కేంద్ర బయో టెక్నాలజీ శాఖ జాయింట్ సెక్రటరీ ఏక్తా విష్ణోయి

### ఎఫ్రీ చైల్డ్ రీడ్స్, ఎఫ్ఆర్ఎస్ అమలు పట్ల అధికారులకు ప్రత్యేక అభినందనలు

### పీఎం శ్రీ పాఠశాలలపై జిల్లా కలెక్టర్ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించిన కేంద్ర జాయింట్ సెక్రటరీ



ఖమ్మం,ఫిబ్రవరి 20(జర్నలిస్ట్ ఫైల్) :మన పిల్లలను ఎటువంటి పాఠశాలలకు పంపాలనుకుంటామో ఆ స్థాయిలో పీఎం శ్రీ పాఠశాలలను ఆదర్శవంతంగా తీర్చి దిద్దాలని కేంద్ర బయో టెక్నాలజీ శాఖ జాయింట్ సెక్రటరీ ఏక్తా విష్ణోయి తెలిపారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో గురువారం కేంద్ర బయో టెక్నాలజీ శాఖ జాయింట్ సెక్రటరీ, పీఎం శ్రీ పాఠశాలలపై జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ లతో కలిసి విద్యాశాఖ అధికారులతో సమీక్షించారు. కేంద్ర బయో టెక్నాలజీ శాఖ జాయింట్ సెక్రటరీ ఏక్తా విష్ణోయి మాట్లాడుతూ తల్లిదండ్రులు సంతోషంగా తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపాలనే ఉద్దేశ్యంతో పిఎం శ్రీ పాఠశాలల కాన్సెప్ట్ కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిందన్నారు. పిల్లల తల్లిదండ్రులకు గర్వకారణంగా ఉండే





విధంగా పీఎం శ్రీ పాఠశాలలను ఆదర్శ వంతంగా తీర్చిదిద్దాలని సూచించారు. పిల్లలలో పఠన సామర్థ్యాలు పెంచేందుకు ఖమ్మం జిల్లాలో చేపట్టిన ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం అద్భుతంగా ఉందని, ఎఫ్.ఆర్.ఎస్. అమలులో కూడా మంచి పని తీరు చూపించారని అధికారులను జాయింట్ సెక్రటరీ అభినందించారు. మన పిల్లలను కూడా పీఎం శ్రీ పాఠశాలలకు పంపే విధంగా ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని అన్నారు. జిల్లాలో ఎంపిక చేసిన పీఎం శ్రీ పాఠశాలలో 2 పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గిందని, దీని పట్ల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జాయింట్ సెక్రటరీ సూచించారు. ప్రైవేట్ కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం ప్రభుత్వం పీఎం శ్రీ పాఠశాల కాన్సెప్ట్ తీసుకొని వచ్చిందని, ఈ అంశాన్ని అధికారులు దృష్టిలో పెట్టుకోవాలని అన్నారు. జిల్లాలో ఎంపిక చేసిన 28 పీఎం శ్రీ పాఠశాలలను ప్రైవేట్ కంటే మెరుగ్గా అభివృద్ధి చేస్తూ ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని, పీఎం శ్రీ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య తగ్గడం అనే సమస్య దేశ వ్యాప్తంగా ఉందని, దీనికి ఒక పరిష్కారం కనిపెట్టాలని, పీఎం శ్రీ పాఠశాలల అభివృద్ధి, నిర్వహణ పట్ల జిల్లా ఉన్నతాధికారుల పర్యవేక్షణ ఉండాలని అన్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ పీఎం శ్రీ క్రింద ఖమ్మం జిల్లా పరిధిలో 28 పాఠశాలలను ఎంపిక చేసి అక్కడ విద్యార్థులకు మెరుగైన సదుపాయాలు కల్పించడంతో మెరుగైన ఫలితాలు సాధనకు పటిష్ట కార్యాచరణ అమలు చేస్తున్నా మన్నారు. పీఎం శ్రీ పాఠశాలలో గర్ల్ చైల్డ్ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టామని, తల్లిదండ్రుల ఫీడ్ బ్యాక్ స్వీకరిస్తూ ఎప్పటికప్పుడు ఇంప్రూవ్ చేసు కుంటున్నామని అన్నారు. పీఎం శ్రీ నిధులతో పిల్లలను ఇండస్ట్రియల్ టూర్ తీసుకొని వెళ్లడం ద్వారా క్షేత్ర స్థాయి పరిస్థితులను గమనించి పిల్లలు వేగంగా పరిజ్ఞానం పెంచుకుంటున్నారని కలెక్టర్ అన్నారు. పీఎం శ్రీ క్రింద జిల్లాకు కేటాయించిన కోటి 15 లక్షల నిధులలో ఇప్పటి వరకు కోటి 7 లక్షలు ఖర్చు చేయడం జరిగిందని అన్నారు. పీఎం శ్రీ పాఠశాలల హెడ్ మాస్టర్ తమకు కేటాయించిన బడ్జెట్ ను పూర్తి స్థాయిలో వినియోగించి ఎప్పటికప్పుడు యూ.సి. సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. బడి బాట కార్యక్రమం ఆధారంగా దాదాపు 3 వేల మంది విద్యార్థుల సంఖ్య పెరిగిందని, పీఎం శ్రీ పాఠశాలలో స్మార్ట్, గ్రిడ్ వ్యవస్థ ఏర్పాటు చేశామని, ప్రతి పాఠశాలకు క్రీడా సామాగ్రి అందించి స్పోర్ట్స్ మీట్ నిర్వహించామని కలెక్టర్ తెలిపారు. ఏక్ భారత్ శ్రేష్ట భారత్ కార్యక్రమం అమలు ద్వారా పిల్లలకు వివిధ సంస్కృతి అవగాహన కలుగుతుందని కలెక్టర్ తెలిపారు. పాఠశాలలో ఆడపిల్లలకు ప్రత్యేకంగా గర్ల్ చైల్డ్ ఎంపవర్మెంట్ క్లబ్స్ ఏర్పాటు చేసి గుడ్ టచ్, బ్యాడ్ టచ్, లీడర్షిప్, ఆరోగ్య జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. ప్రతి పీఎం శ్రీ పాఠశాలలో టీచర్స్ పోస్ట్ ఖాళీ ఉండకుండా భర్తీ చేశామని తెలిపారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు చర్యలు చేపట్టామని, పిల్లలు, ఉపాధ్యాయులు, సిబ్బంది హాజరు సైతం ఎఫ్.ఆర్.ఎస్. ద్వారా నమోదు చేస్తున్నా మని అన్నారు. పీఎం శ్రీ పాఠశాలలో గత ఏడాది జరిగిన 10వ తరగతి పరీక్ష ఫలితాలలో 95 శాతం ఉత్తీర్ణత సాధించడం జరిగిందని అన్నారు. రాబోయే నెల రోజుల వ్యవధిలో జరిగే 10వ తరగతి పరీక్షలో 100 శాతం ఫలితాలు రాబట్టేందుకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రాథమిక విద్యార్థులకు తప్పనిసరిగా రీడింగ్ స్కిల్స్ అందాలనే లక్ష్యంతో ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం ప్రత్యేకంగా చేపట్టామని అన్నారు. ప్రతిరోజు ఒక గంట సమయం ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం ద్వారా ఫొనెటిక్ తో పిల్లలకు కాంప్రెహెన్షన్ స్కిల్స్ పెంచేందుకు చర్యలు చేపట్టామని, దీని కోసం ప్రత్యేకంగా స్టడీ మెటీరియల్ తయారు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా క్రమ క్రమంగా పిల్లల పఠన సామర్థ్యాలు మెరుగవుతున్నాయని అన్నారు. పాఠశాలలో నెలకు ఒక శనివారం బ్యాగ్ లెస్ డే నిర్వహిస్తూ ఆ రోజు వివిధ సాంస్కృతిక, క్రీడా కార్యక్రమాలతో పిల్లల అభ్యున్నతికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. పిల్లలు టూరిస్ట్ స్థలాలు, పరిశ్రమల టూర్ రెగ్యులర్ గా విజిట్ చేసేలా చర్యలు తీసుకుంటున్నామని, పిల్లలకు యోగా, వ్యాయామంపై అవసరమైన శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ ప్రాథమిక దశ నుంచే పిల్లలు ప్రభుత్వ పాఠశాలల వైపు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రైవేట్ కు ధీటుగా పీఎం శ్రీ పాఠశాలలో కూడా ఏఐ లెర్నింగ్ పై శిక్షణ అందించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఎక్కడ కూడా ఉపాధ్యాయుల కొరత లేదని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ రంగంలో పూర్వ ప్రాథమిక విద్య లేకపోవడం వల్ల ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను కొంత తక్కువగా నమోదు అయ్యేదని, ప్రస్తుత సంవత్సరం నుంచి జిల్లాలో 28 పూర్వ ప్రాథమిక పాఠశాలలను ఏర్పాటు చేశామని అన్నారు. ఈ సమావేశంలో విద్యా శాఖ అర్వేడీ సత్యనారాయణ రెడ్డి, డిఈఓ చైతన్య జైనీ,విద్యాశాఖ ప్లానింగ్ కోఆర్డినేటర్ సి.హెచ్. రామకృష్ణ, సీఎంఓ ప్రవీణ్, మండల విద్యాశాఖ అధికారులు, పిఎంశ్రీ పాఠశాలల ప్రిన్సిపాల్, హెడ్ మాస్టర్ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు



అంది లక్ష్మణ్ రావు

రాజేంద్రనగర్, ఫిబ్రవరి 20 (జర్నలిస్ట్ ఫైల్) : ఛత్రపతి బిరుదాంకితుడు, హిందూ హృదయ సామ్రాట్ శివాజీ మహారాజ్ మాత జిజియా బాయి షాహాజీ భోంస్లే పుణ్య దంపతులకు19 ఫిబ్రవరి 1630 సంవత్సరమున శివనేరి దుర్గంలో జన్మించినాడు.ఆయన పుట్టిన రోజు సందర్భంగా గురువారం షేక్ పేట్ ప్రధాన రహదారి కూడలి శివాజీ చౌక్ వద్ద శివాజీ విగ్రహమునకు నివాళులు అర్పించిన అందె లక్ష్మణ్ రావు,సిరుమల్లె రాజశేఖర్,చేరిపల్లి యాదగిరి,రాజు కటకం,మైసరి జ్ఞానేశ్వర్,బంగారు బాబు కూసం,సంబూరు పవన్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరిలోనే సెగలు పుట్టిస్తున్న ఎండలు

### పలుచోట్ల 35 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రతలు



హైదరాబాద్, (జర్నలిస్ట్ ఫైల్) : తెలంగాణ రాష్ట్రంలో భానుడు అప్పుడే తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. ఫిబ్రవరి మూడో వారానికే ఎండలు మండుతుండటంతో జనం బెంబేలెత్తుతున్నారు. పలు జిల్లాల్లో పగటి ఉష్ణోగ్రతలు 35 డిగ్రీలు దాటేశాయని, శుక్రవారం నుంచి ఎండ తీవ్రత మరింత పెరగనున్నట్లు వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ముఖ్యంగా నిజామాబా ద్, భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, జగిత్యాల, ఖమ్మం, జయశంకర్ భూపాలపల్లి, మంచిర్యాల, ఆదిలాబాద్ జిల్లాల్లో ఎండల ప్రభావం ఎక్కువగా ఉం టుందని, ఆయా జిల్లాలకు వాతావరణ శాఖ యెల్లో అలెర్ట్ జారీ చేసింది.

## గ్రామీణ డాక్ సేవకులు పోస్టల్ వ్యవస్థకు బలమైన పునాది



○ జిడిఎస్ సమ్మేళన్ కార్యక్రమ ఏర్పాట్ల పరిశీలించిన చీఫ్ పోస్ట్ మాస్ మాస్టర్ జనరల్ శ్రీదేవి

**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ ఫైల్):** గుంటూరులో ఈనెల. 22న 'గ్రామీణ డాక్ సేవక్ సమ్మేళనం'నిర్వహిస్తున్నట్లుచీఫ్ పోస్ట్ మాస్టర్ జనరల్ శ్రీదేవి శశుక్రవారంతెలిపారు. గుంటూరు నగర శివారులో గల బొమ్మిడాల నగర్ లో ఉన్న శ్రీ సత్య సాయి స్పిరిచువల్ సొసైటీలో ఫిబ్రవరి 22, ఆదివారం జరిగే ఈ కార్యక్రమం ఏర్పాట్లను ఆమె పరిశీలించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ముఖ్యఅతిథిగా, కమ్యూనికేషన్స్ కేంద్ర మంత్రి ఆదిత్య సింధియా పాల్గొంటారని ఆమె వెల్లడించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ చొరవతో నిర్వహిస్తున్నారని చెప్పారు. కార్యక్రమం ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారని ఈ సందర్భంగా వివరించారు. ఫిబ్రవరి 22న గుంటూరులో 'గ్రామీణ డాక్ సేవక్ సమ్మేళనం' నిర్వహిస్తున్నట్లు శ్రీదేవి తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో దాదాపు 9,100 బ్రాంచ్ పోస్టాఫీసుల ద్వారా గ్రామీణ ప్రాంత ప్రజలకు సేవలు అందిస్తున్న గ్రామీణ డాక్ సేవకులు పోస్టల్ వ్యవస్థకు బలమైన పునాది అన్నారు. త్తరాల బట్వాడా, సేవింగ్స్ బ్యాంక్ ఖాతాల ప్రారంభం, పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ వంటి సేవలను గ్రామస్థాయిలో సమర్థవంతంగా అందిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న వేలాది గ్రామీణ డాక్ సేవకులను ఒకే వేదికపైకి తీసుకువచ్చి, వారి సేవలను గుర్తించి ప్రోత్సహించడం ఈ సమ్మేళనం లక్ష్యం అని వెల్లడించారు. ఉత్తమంగా పనిచేసిన 10 మంది గ్రామీణ డాక్ సేవకులను కార్యక్రమంలో ఘనంగా సత్కరిస్తున్నట్లు చెప్పారు. ఈ సమ్మేళనానికి గౌరవ కేంద్ర కమ్యూనికేషన్ల శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వస్తున్నట్లు వెల్లడించారు. డాక్ సేవ – జన సేవ" అనే లక్ష్యంతో పోస్టల్ శాఖ గ్రామీణ ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందించేందుకు కట్టుబడి ఉన్నట్లు చెప్పారు. ఈ పరిశీలన కార్యక్రమంలో సూపరిండెంట్ ఆఫ్ పోస్ట్ ఆఫీస్ గుంటూరు డివిజన్ యు యలమందయ్య ,ఎస్. వీర నారాయణ , సూపరిండెంట్ పోస్టల్ స్టోర్స్ డిపో. విజయవాడ వై వి. ఎన్ రవిశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన జాయింట్ కలెక్టర్



**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ ఫైల్):** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 22వ తేదీన జిల్లాకు రానున్న దృష్ట్యా ఏర్పాట్లను జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ శుక్రవారం పరిశీలించారు. కేంద్ర కమ్యూనికేషన్ల శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా, కేంద్ర కమ్యూనికేషన్లు, గ్రామీణ అభివృద్ధి శాఖ సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్ర శేఖర్, తపాల శాఖ ఉన్నత ఉద్యోగులు తో కలసి తపాలా శాఖ గ్రామీణ డాక్ సేవక్ సమ్మేళనంలో పాల్గొంటారు. ఈ కార్యక్రమం బొమ్మిడాల నగర్ సత్యసాయి స్పిరిట్యువల్ సొసైటీ ట్రస్ట్ ప్రాంగణంలో 22వ తేదీ మధ్యాహ్నం 4 గంటలకు ప్రారంభం కానుంది. బొమ్మిడాల నగర్ సత్యసాయి స్పిరిట్యువల్ సొసైటీ ట్రస్ట్ ప్రాంగణంలో ప్రముఖులకు, ఉద్యోగులకు పార్కింగ్, వేదిక నిర్మాణం, తదితర అంశాలను తనిఖీ చేశారు. ఎక్కడ ఎటువంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు జరగాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రం నలుమూలల నుండి దాదాపు 8 వేల మంది తపాలా శాఖ ఉద్యోగులు ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారని, ఆ మేరకు అన్ని సౌకర్యాలు పక్కాగా ఉండాలని అన్నారు. తాగునీరు మరుగుదొడ్లు వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి కె. శ్రీనివాస రావు, అదనపు ఎస్పీ జి.వి. రమణ మూర్తి, డీఎస్పీలు అజీజ్, బి. శ్రీనివాస రావు, జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి బి.వి.రంగా రావు, రహదారులు భవనాలు శాఖ పర్యవేక్షక ఇంజనీర్ శ్రీనివాస మూర్తి, ట్రాన్స్ కో పర్యవేక్షక ఇంజనీర్ రమేష్, తహసిల్దార్ సుభాని, తపాల శాఖ పర్యవేక్షకులు యలమందయ్య, ఆర్.టి. సి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 25న ఎంఆర్‌పిఎస్ తరపున మహాధర్నా



○ ఎంఎస్పి జాతీయ అధ్యక్షులు మున్నంగి నాగరాజు

**బ్రహ్మంగారిమఠం(జర్నలిస్ట్ ఫైల్ ):** ఈనెల 5 6 తేదీల్లో ఇద్దరు దళిత యువకుల మరణాలపై రాజకీయ జోక్యం తగదని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ ఆదేశాల మేరకు బ్రహ్మంగారిమఠం మండల పరిధిలోని ఉన్న మాదిగ గ్రామాలలో ఎమ్మార్పీఎస్ నాయకులు అనుసంధానం సంఘ నాయకులు కలిసి ప్రతి మాదిగ గ్రామాలలో జరిగిన హత్యలు పై ప్రతి దళితనుండి ఉద్యమించే అవసరం ఎంతైనా ఉందని మందకృష్ణ పిలుపుమేరకు ఈనెల 25 తేదీన స్థానిక కక్కయ్య స్వామి వారి మఠం నుండి తాహశీల్దార్ కార్యాలయం వరకు శాంతియుతర్యాలీ కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని ప్రతి దళిత గ్రామం నుండి ఈ ర్యాలీలో పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మెస్పీ జాతీయ అధ్యక్షులు మున్నంగి నాగరాజు సొట్టా నరేంద్ర బాబు వారి ఆధ్వర్యంలో అన్ని గ్రామాలలో పర్యటించాలని మందకృష్ణఇచ్చిన ఆదేశాల మేరకు గ్రామాలలో పర్యటించడం జరిగిందన్నారు ప్రతి ఒక్కరూ పాల్గొని ఈ ర్యాలీని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల ఐదు ఆరో తేదీన ఇద్దరు దళిత యువకులు అనుమాన స్థితిలో మృతదేహం తెలుగంగ కాలంలో లభ్యం కావడం వాటి వెనక అనుమానాలు ఉన్నాయని వెంటనే మరణాల ఎనక నిగ్గుని తెల్చాలని ఈ మరణాల వెనక రాజకీయ జోక్యాలు లేకుండా దళితు కుటుంబాలకు న్యాయం జరిగే విధంగా చూడాలని గత పది రోజుల నుండి దళిత ఆవేదనలో పట్టించుకుండే అధికారులు లేకపోవడంతోనే దళితులు రోడ్లపైకి రావడం జరుగుతుందని ఇప్పటికైనా అధికారులు స్పందించి దళిత కుటుంబాలకు న్యాయం జరిగే విధంగా చూడాలని లేని పక్షంలో దళితులు రోడ్లపైకి వచ్చి ఆందోళనలు మరింత ఉద్దేశం చేస్తామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలోఎంఎస్పి జిల్లా అధ్యక్షులు కేవన్ రాజా మాదిగ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఎర్రంపల్లె జ్ఞానేశ్వరరావు నియోజకవర్గ నాయకులు సంజీవ మాదిగ ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు నాయకులు సోమిరెడ్డి పల్లె ఎమ్మార్పీఎస్ నాయకులు సురేంద్ర తదితరులు పాల్గొన్నారు

# డ్రెయిన్ల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయండి

○ 16వ ఆర్థిక సంఘ నిధుల ద్వారా నిర్మాణం
○ పెండింగ్ పనులపై దృష్టి సారించండి
○ పనుల్లో నాణ్యతకు రాజీపడకండి
○ మునిసిపల్ అధికారులతో గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్



**గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్):** నియోజకవర్గంలో చేపట్టబోయే అభివృద్ధి పనులకు వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మునిసిపల్ అధికారులకు గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. శుక్రవారం స్థానిక గుంటూరు తూర్పు శాసనసభ్యుల వారి కార్యాలయంలో మునిసిపల్ అధికారులతో ఎమ్మెల్యే నసీర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ఇప్పటి వరకు చేపట్టిన అభివృద్ధి పనుల వివరాలు, వాటి పురోగతి వంటి అంశాలపై ఆరా తీశారు. అనంతరం 16వ ఆర్థిక సంఘ నిధులు రాబట్టుకునేందుకు డ్రెయిన్ల నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలు రూపొందించాలన్నారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో మణిపురం బ్రిడ్జి నుంచి అమ్మవారి గుడి వరకు, ఇస్రాయేలు పేట నుంచి వాసవి నగర్ వరకు, వెంకటరమణ కాలనీ నుంచి మొండిగేటు వరకు, జియాఉద్దీన్ నగర్ నుంచి మొండి గేటు వరకు డ్రెయిన్ల నిర్మాణానికి చర్యలు చేపట్టామని తెలిపారు. దీంతోపాటు డీఎస్ నగర్ స్ట్రోమ్ డ్రెయిన్ పూర్తి చేసేందుకు అంచనాలు రూపొందించాలని చెప్పారు. ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గుంటూరు తూర్పు నియోజకవర్గంలో డ్రెయినేజీ వ్యవస్థ ప్రక్షాళన చేస్తున్నామని వెల్లడించారు. గత వైసీపీ ప్రభుత్వంలో వర్షం కురిస్తే చాలు రోడ్లపైకి నీరు నిలిచేవని, లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యేవని చెప్పారు. ప్రస్తుతం అన్ని ప్రాంతాలను సమాన స్థాయిలో అభివృద్ధి చేసే దిశగా అడుగులు వేస్తున్నామని వెల్లడించారు. అంతర్గత డ్రెయినేజీ వ్యవస్థను పటిష్టం చేయడం ద్వారా మురుగు సమస్యకు చెక్ చెప్పబోతున్నామని అన్నారు. ఇప్పటికే ప్రారంభించిన పనులను వేగవంతంగా, నాణ్యతాయుతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.

# పోలీస్ స్టేషన్ నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

○ గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్



**గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్):** గుంటూరు జిల్లా నార్త్ పోలీస్ సబ్‌డివిజన్ పరిధిలోని తాడేపల్లి పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఐపీఎస్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ నిర్వహణ, శాంతిభద్రతల పరిస్థితిపై సమగ్ర సమీక్ష నిర్వహించారు.

స్టేషన్ పరిధికి సంబంధించిన భౌగోళిక మ్యాప్‌ను పరిశీలించి, ప్రాంతాల వారీగా నమోదైన కేసుల వివరాలు, శాంతిభద్రతల పరిస్థితి గురించి విశ్లేషించారు. స్టేషన్ పరిసరాల్లో పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని, స్వీయ పారిశుధ్య చర్యలు చేపట్టాలని సూచించారు.

రికార్డుల నిర్వహణ, నవీకరణపై సిబ్బందితో మాట్లాడి, కేసుల నమోదు విధానాన్ని క్రమబద్ధంగా పర్యవేక్షించాలని, పెండింగ్ కేసుల పరిష్కారాన్ని వేగవంతం చేయాలని ఆదేశించారు. రిసెప్షన్‌లో ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించే విధానం, వాటిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లే ప్రక్రియలో పారదర్శకత పాటించాలని సూచించారు.

స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరును పరిశీలించి, అవి నిరంతరం సక్రమంగా పనిచేసేలా పర్యవేక్షణ బలోపేతం చేయాలని తెలిపారు. రౌడీషీటర్ల కదలికలపై నిఘా పెట్టి, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

గంజాయి, పేకాట, కోడి పందేలు వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలను కట్టడి చేయాలని, గంజాయి వినియోగం, విక్రయం, సరఫరా వల్ల కలిగే దుష్ప్రభావాలపై 'సంకల్పం' కార్యక్రమం ద్వారా ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. వీవీఐపీ, వీఐపీ భద్రత దృష్ట్యా సున్నిత ప్రాంతాల్లో కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలని చెప్పారు.

కేసుల్లో సీజ్ చేసిన ఆస్తులను భద్రపరుస్తున్న గదిని పరిశీలించి, చట్టపరమైన నిబంధనలకు అనుగుణంగా పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు. పోలీస్ అధికారులు, సిబ్బందితో పరస్పర చర్చలు జరిపి, విధుల్లో క్రమశిక్షణ, పారదర్శకత పాటిస్తూ ప్రజలకు సకాలంలో సేవలు అందించాలని సూచించారు.

తనిఖీలో తాడేపల్లి సీఐ వీరేంద్రబాబు, ఎస్సైలు ఖాజావలి, సాయి కిరణ్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్బీఐ ఖాతాదారుల కోసం ప్రయోజన ప్రమాద భీమాపాలసీ

○ ప్రాంతీయ అధికారి వివి. జగదీష్ కుమార్



**తెనాలి(జర్నలిస్ట్ ఫైల్):** ఖాతాదారులకు మెరుగైన సేవలు అందిస్తున్న భారతీయ స్టేట్ బ్యాంక్ సామాజిక భాద్యతగా ప్రవేశ పెట్టిన కొత్త పాలసీ "వ్యక్తిగత ప్రమాద బీమా పాలసీ" అని ఎస్బీఐ ప్రాంతీయ కార్యాలయ అధికారి జగదీష్ కుమార్ పేర్కొన్నారు. స్థానిక గాంధీచౌక్ లోని బ్యాంక్ ప్రాంతీయ కార్యాలయంలో శుక్రవారం ఉదయం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలొ జగదీష్ కుమార్ మాట్లాడుతు స్టేట్ బ్యాంక్ ఇటీవల ప్రవేశపెట్టిన వ్యక్తిగత ప్రమాద బీమా పాలసీ వివరాలను వెల్లడించారు. స్టేట్ బ్యాంక్ లో ఖాతా కలిగివున్న, 18 నుండి 65 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన ప్రతి ఒక్కరూ ప్రమాద భీమా పాలసీకి అర్హులేనని, ఏడాదికి కేవలం 3000 రూపాయలు పాలసీ ప్రీమియం చెల్లించినవారు, ఎటువంటి ప్రమాదం జరిగినా 60 లక్షలు భాదితుడి కుటుంబానికి అందచేయడం జరుగుతుందని తెలిపారు, ప్రమాదం జరిగిన భాదితుడి నామినీ కి, ఎస్బీఐ లొ,ఖాతా లేకపోయినా, ఇతర బ్యాంక్ లో ఉన్నా,సంబంధించిన వివరాలు అందించిన వారం రోజుల నుండి పదిహేను పనిదినాలలో సొమ్మును జమ చేయడం జరుగుతుందని తెలిపారు. అనుకోని విధంగా పాలసీదారుడికి ప్రమాదం వల్ల, ప్రాణనష్టం జరిగితె,కేవలం భాదితునికి చెందిన భీమా సొమ్ముతో పాటు భాదితుడి పిల్లల చదువు నిమ్మిత్తం 20 వేలు, అంబులెన్స్ ఖర్చుల కోసం 1500 దహన సంస్కారాలకు 15 వేలు అదనంగా ప్రమాదం జరిగిన వెంటనే అందచేయ బడుతుందని చెప్పారు. బ్యాంక్ కు చెందిన యోనో యాప్ ద్వారా కాని,ఏ బ్యాంక్ శాఖలో నైనా,ఈ పాలసీ తీసుకోవచ్చని, రెన్యువల్ కూడా పాలసి తీసుకుంటున్న శాఖలో అధీకృత పత్రాన్ని సమర్పించవచ్చని పేర్కొన్నారు. పాలసీ తీసుకున్న వెంటనే ప్రమాద బీమాకు అర్హత లభించినా,ఆత్మహత్యలు ఈ పరిధిలోకి రావన్నారు. పాముకాటు, కరెంట్ షాక్, రోడ్ తదితర ప్రమాదాలు ఈ పాలసి పరిధిలోకి వస్తాయని తెలుపారు.

ప్రమాదాలు చెప్పిరావని,ప్రతి ఒక్కరు ఈ ప్రమాద భీమా పాలసీ తీసుకోవడం కుటుంబానికి ఓ భరోసా అన్నారు.

# ఆర్ఎస్ఎస్ శాఖపై దాడిని నిరశిస్తు హిందూసంఘాల ప్రదర్శన




**తెనాలి(జర్నలిస్ట్ ఫైల్):** ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు విశ్వవిద్యాలయంలో మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ కవాతు చేశారంటూ కొన్ని వర్గాలు విష ప్రచారానికి తెర తీశాయని, ఆర్ఎస్ఎస్ కార్యక్రమాలన్నీ చట్టానికి లోబడి శాంతియుతంగానే జరుగుతాయని,తమ శాఖపై దాడికి పాల్పడిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని హిందూ చైతన్య వేదిక రాష్ట్ర ఉపాధ్యాయుడు అంబటి మారుతీరావు తమ నిరసన వ్యక్తం చేశారు. ఈనెల 17వ తేదీన వైజాగ్ ఆంధ్ర యూనివర్సిటీలో ఆర్ఎస్ఎస్ శాఖలపై ఉద్దేశపూర్వకంగా జరిగిన దాడిని నిరసిస్తూ,శుక్రవారం తెనాలి గాంధీ చౌక్ నుండి ఆఎస్ఎస్, హిందూ సంఘాల ఆధ్వర్యంలొ సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు నిరసన ప్రదర్శన చేపట్టి, కార్యాలయ అధికారులకు వినతి పత్రం సమర్పించారు.

దారి పొడవునా దాడికి పాల్పడిన వారి తీరును నిరశిస్తు నినాదాలు చేశారు. ఈసందర్భంగా హిందు సంఘాల నాయకులు తమ అభిప్రాయాలను, ఆఎస్ఎస్ సిద్ధాంతాలను మీడియా ముఖంగా వివరించారు. ఆఎస్ఎస్ విధానంలొఎక్కడ హింసకు, విద్వేషాలకు తావు ఉండదని,. ప్రశాంతంగా ఎన్నో ఏళ్ళుగా జరుగుతున్న శాఖపై దాడికి పాల్పడిన వారే, ఆర్ఎస్ఎస్ తమపై దాడి చేసిందంటూ తప్పుడు ప్రచారం చేయడం బాధాకరం అన్నారు. ఇలాంటి దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.

నిరసన ఆందోళన కార్యక్రమంలొ. హిందూ చైతన్య వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు, అంబటి మారుతీరావు,హిందూ చైతన్య వేదిక జిల్లా ఉపాధ్యక్షుడు, పొట్టిశ్రీనివాస్, బిజెపి నాయకులు అడపా సంపత్ రాయుడు,సామాజిక సమరసతా ఫౌండేషన్ తెనాలి కన్వీనర్ కడియాల సునీల్ కుమార్,బిఎమ్ఎస్, విహెచ్ పి, ఎబివిపికార్యకర్తలు పాల్గొన్నారు.

# బీసీ సింహగర్జనను అడ్డుకునేందుకు కుట్రలు

○ హైకోర్టు జోక్యంతోనే అనుమతి
○ ఐదు డిమాండ్ల సాధనే లక్ష్యం
○ భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తాం
○ కుట్రలపై పోలీసులు అప్రమత్తత
○ బిసివై పార్టీ అధినేత బోడె రామచంద్రయాదవ్



**మంగళగిరి (జర్నలిస్ట్ ఫైల్):** బీసీల ఐక్యతను చూసి ఓర్వలేక, ఈ నెల 22న తలపెట్టిన బీసీ సింహగర్జన మహాసభను అడ్డుకోవడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం పోలీస్ శాఖను అడ్డుపెట్టుకుని అనేక కుట్రలు పన్నిందని భారతచైతన్య యువజన (బిసివై) పార్టీ జాతీయ అధ్యక్షులు బోడె రామచంద్రయాదవ్ తీవ్రంగా ఆరోపించారు. సభకు అనుమతులు నిరాకరించేందుకు చివరి వరకు ప్రయత్నించారన్నారు, చివరకు హైకోర్టు జోక్యంతోనే అనుమతులు వచ్చాయన్నారు. ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఎదుట సభ ప్రాంగణం వద్ద ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం ఆయన శుక్రవారం మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా రామచంద్రయాదవ్ మాట్లాడుతూ, "బీసీల ఐదు ప్రధాన డిమాండ్ల సాధనే లక్ష్యంగా ఈ మహాసభను నిర్వహిస్తున్నాం. బీసీ రక్షణ చట్టం తక్షణ అమలు, రాజధాని ప్రాంతంలో బీసీల అభివృద్ధికి వెయ్యి ఎకరాల భూమి కేటాయింపు, బీసీ కార్పొరేషన్లకు నిధులు, సమగ్ర కులగణన, విద్య, ఉద్యోగ, చట్టసభల్లో 44% రిజర్వేషన్లు కల్పించడం వంటి డిమాండ్లతో భవిష్యత్ కార్యాచరణ ప్రకటించబోతున్నాం. అయితే, మేము సింహగర్జన ప్రకటించిన తర్వాత, బీసీలలో వస్తున్న ఐక్యతను దెబ్బతీయడానికి, ఉద్యమాన్ని నీరుగార్చడానికి ప్రభుత్వం అనేక ప్రయత్నాలు చేస్తోంది. సభకు అనుమతులు ఇవ్వకుండా పోలీస్ శాఖ ద్వారా తీవ్రంగా ఇబ్బందులకు గురిచేశారు. ఈ నెల 4వ తేదీన దరఖాస్తు చేసుకున్నా, చివరి వరకు స్పందించలేదు. దీంతో మేము హైకోర్టును ఆశ్రయించగా, న్యాయస్థానం జోక్యంతోనే అనుమతులు లభించాయి. ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసినా, బీసీ సింహగర్జన మహాసభ అత్యంత ప్రశాంత వాతావరణంలో, విజయవంతంగా జరిగి తీరుతుందని రామచంద్రయాదవ్ ధీమా వ్యక్తం చేశారు. సభను అడ్డుకోవడానికి కొన్ని శక్తులు కుట్రలు చేసే అవకాశం ఉందని తమకు సమాచారం ఉందని, కాబట్టి పోలీసులు అప్రమత్తంగా ఉండి, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సభలో రాజకీయ ప్రసంగాలతో పాటు, సామాజిక న్యాయానికి ప్రతీకగా శ్రీకృష్ణుడు–జాంబవతిల కల్యాణ మహోత్సవాన్ని, బీసీ కుల దేవతల ఆరాధన, మహనీయులకు నివాళులర్పించే కార్యక్రమాలను చారిత్రాత్మకంగా నిర్వహించ నున్నట్లు ఆయన తెలిపారు. ఈ ఐదు డిమాండ్లు సాధించే వరకు, కలిసి వచ్చే అన్ని సంఘాలను, పార్టీలను కలుపుకొని తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

## 22న శ్రీకంఠశివాచార్యులవారి జయంతుత్సవాలు : ఈవో హరిప్రసాద్



**తెనాలి(జర్నలిస్ట్ ఫైల్):** శైవాగమ మూలపురుషులు శ్రీకంఠ శివాచార్యులవారి జయంతోత్సవాలు ఓంకార ఆశ్రమంలో నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వాహణ అధికారి హరిప్రసాద్ పేర్కొన్నారు. స్థానిక బుర్రిపాలెం రోడ్ లోని ఓంకారేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలొ శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలొ శ్రీకంఠ శివాచార్యుల జయంతి ఉత్సవాలను, ఈనెల 22వ, తేదీ ఆదివారం విశేష పూజలతొ నిర్వహించనున్నట్లు తెలిపారు. శైవాగమ పండితులు శరభేశ్వర స్వామి ఆలయ వ్యవస్థాపకులు మామిళ్ళపల్లి మృత్యుంజయ ప్రసాద్ మాట్లాడుతు జగద్గురువులైన శ్రీకంఠ శివాచార్యులు శైవాగమ విధానానికి ఆద్యులని తెలిపారు. శివాద్వైత మఠములను నెలకొల్పి, ముఖ్యశిష్యులను మఠాధిపతులుగా నెలకొల్పినట్లు స్కాంద పురాణం చెబుతుందని వివరించారు. శైవాగమ వికాసానికి విశిష్ట సేవచేసిన, శ్రీకంఠ శివాచార్యుల వారి, వైశిష్ట్యాన్ని వివరించారు. శివాచార్య జయంతి ఉత్సవాల్లొ ప్రధానంగా, పట్టణంలోని శివాలయాల్లో ఉండే, అర్చక స్వాములను సత్కరించ నున్నట్లు తెలిపారు. శ్రీకంఠ శివాచార్యులు క్రీస్తు పూర్వం 1616వ, సంవత్సరంలొ అవతరించారని,300సంవత్సరాలు జీవించారని చెప్పారు.

శివాంశ సంభూతులైన అష్టాదయ యోగాచార్యులలో, ఒకరైన శివాచార్యులను స్మరించుకుంటు నిర్వహించే జయంతి ఉత్సవాలలో భక్తులు, శివార్చకులు పాల్గొనే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవావలన్నారు. సమావేశంలొ స్వర్ణకుమార్ శర్మ, శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## శివాలయంలో' వస్తున్నాడు చిత్రా షూటింగ్ ప్రారంభోత్సవం



**మంగళగిరి (జర్నలిస్ట్ ఫైల్):** మంగళగిరిలోని శ్రీ గంగా భ్రమరాంబ మల్లేశ్వర స్వామి దేవస్థానం ఆవరణలో శ్రీ లక్ష్మీ గణపతి క్రియేషన్స్ సమర్పిస్తున్న వస్తున్నాడు సినిమా షూటింగ్ ప్రారంభ కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఏపీఎంఐడిసి చైర్మన్, జనసేన మంగళగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ చి ల్లపల్లి శ్రీనివాసరావు ఆ కొట్టి, చిత్రీకరణ ప్రారంభించారు.

ఈ సందర్భంగా దర్శకుడు, హీరో ఎం. రాఘవేంద్రరావు చిత్ర యూనిట్ సభ్యులతో కలిసి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సందర్భంగా చిల్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ స్వామివారి ఆశీస్సులతో సినిమా ఘనవిజయం సాధించాలని, శ్రీ లక్ష్మీ గణపతి క్రియేషన్స్ సంస్థకు మంచి పేరు, లాభాలు చేకూరాలని ఆకాంక్షించారు. మంగళగిరిలో గతంలో కృష్ణ, కృష్ణంరాజు, సుమన్ తదితర ప్రముఖుల చిత్రీకరించిన పలు చిత్రాలు సూపర్ హిట్ అయ్యాయని గుర్తుచేశారు. ఇదే తరహాలో 'వస్తున్నాడు' చిత్రం విజయాన్ని అందుకోవాలని అభిలాషించారు. కార్యక్రమంలో రాష్ట్ర పద్మశాలీయ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ నందం అబదయ్య, మంగళగిరి మార్కెట్ యార్డ్ కమిటీ ఛైర్మన్ జవ్వాది కిరణ్ చంద్, మంగళగిరి శివాలయం ట్రస్ట్ బోర్డు ఛైర్మన్ భోగి కోటేశ్వరరావు, శివాలయం ట్రస్టుబోర్డు మెంబర్ & ఎంటిఎంసి జనసేన కార్యదర్శి తిరుమలశెట్టి మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## దోమల ద్వారా వ్యాపించే వ్యాధులపై డిబేట్



**తెనాలి(జర్నలిస్ట్ ఫైల్):** తెనాలి పట్టణము స్థానిక చినరావూరు అన్నం వారి వీధి ఆవుల గోపాలకృష్ణమూర్తి మున్సిపల్ పాఠశాల యందు మలేరియా సిబ్బంది పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాలకొల్లు నందకుమార్ మరియు పాఠశాల ఉపాధ్యాయులు నీలమ్మ , కొండలు, శాంతి,విజయ స్థానిక ఆరోగ్య సిబ్బంది సహకారంతో పాఠశాలలో విద్యార్థి విద్యార్థులకు దోమల యొక్క పెరుగుదల వాటి ద్వారా వ్యాపించే వ్యాధులు గ్రాములు పుట్టకుండా చేయుట తదితర అంశాలపై అవగాహన కల్పించి అనంతరం డిబేట్ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో తెనాలి పట్టణ సబ్ యూనిట్ అధికారి శ్రీకంఠ ఉమాకాంత్ మాట్లాడుతూ దోమల యొక్క పుట్టుక వాటి యొక్క ఉత్పత్తి వాటి ద్వారా వ్యాపించే వ్యాధులు తదితర అంశములపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా నీటి నిల్వలను చెక్ చేసుకొనుట, నీటి నిల్వలను శుభ్రం చేసుకొనుట, నీటి నిల్వలను వారానికి ఒకటి లేదా రెండు సార్లు మార్చుకొనుట తదితర చిన్న చిన్న జాగ్రత్త వలె పెద్ద ప్రమాదం నుంచి తప్పించుకొనవచ్చునని తెలిపారు వీటిని సక్రమంగా వినియోగించుట ద్వారా ప్రాణాలను కాపాడుతుందని అదే నీరు నిల్వ ఉంచుకోవడం వలన దోమలు వృత్తి చెంది ప్రాణసంకటముగా మారుతుందని తెలిపారు. తెనాలి పట్టణ ఆరోగ్య విస్తరణాధికారి అందె బాలచంద్రమౌళి మాట్లాడుతూ దోమతెరల ప్రాముఖ్యత నీటి నిల్వలు కలిగే అనర్థాలు జ్వరాలు వచ్చినప్పుడు తీసుకోవలసిన జాగ్రత్త చర్యలు వైద్య సలహా మీదకు రక్త పరీక్షలు చేయించుకుని వ్యాధి నిర్ధారణ తగిన చికిత్స ద్వారా ప్రమాదం నుంచి తప్పించుకొనవచ్చునని తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాలకొల్లు నందకుమార్ ఆరోగ్య సిబ్బంది, మునిసిపల్ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులతో దోమలపై అవగాహన డిబేట్ నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షకులు దీపాల శ్రీనివాసరావు , ఆరోగ్య కార్యకర్తలు , చినరావూరు శానిటరీ సెక్రటరీ కొమ్మవరపు సంధ్య, వార్డ్ హెల్త్ సెక్రటరీ భారతీదేవి ఆశా కార్యకర్త ఉషారాణితదితరులు పాల్గొన్నారు.

INK OF TRUTH
జర్నలిస్ట్ ఫైల్
తెలుగు దినపత్రిక
జర్నలిస్ట్ ఫైల్ దినపత్రిక
చందాదారులుగా చేరాలని
అనుకుంటున్నారా?
అయితే ఈ నెంబర్‌కు ఫోన్ చేయండి
సర్క్యులేషన్ మేనేజర్
76 61 80 59 68

## అక్రమ వసూళ్లపై బీజేపీ జనతా వారధిలో ఫిర్యాదు



○ బాధితులకు న్యాయం చేయాలని బీజేపీ ఎమ్మెల్యే డా. పార్థసారథికి వినతి

**విజయవాడ (జర్నలిస్ట్ ఫైల్):** బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన "జనతా వారధి" కార్యక్రమంలో భారీ స్థాయిలో అక్రమ డబ్బు వసూళ్లపై ఫిర్యాదు వెలువడింది. గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం గుండిమెడ గ్రామానికి చెందిన చప్పిడి బాలస్వామి అనే వ్యక్తి బీజేపీ ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథికి లేఖ ద్వారా తన ఆవేదన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మహారాష్ట్ర, ఒడిశా రాష్ట్రాలకు చెందిన పేద కుటుంబాల నుంచి పెద్దఎత్తున అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ప్రతి వ్యక్తి నుండి సుమారు రూ. 10,000 వరకు వసూలు చేసినట్లు లేఖలో పేర్కొన్నారు. ఈ అక్రమ వసూళ్ల వెనుక నాగేండ్ల వెంకటేశ్వర్లు, చంద్ర పుల్లయ్య అనే వ్యక్తులు ఉన్నారని, వీరు ఏజెంట్లను నియమించి లక్షలాది రూపాయలు సేకరించినట్లు వివరించారు. ఈ వ్యవహారంపై ప్రభుత్వ అధికారులతో సమగ్ర విచారణ జరిపించి, బాధితులకు న్యాయం చేయాలని, నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని చప్పిడి బాలస్వామి తన వినతిలో కోరారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర మీడియా ఇంఛార్జి కిలారి దిలీప్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుడిసే దేవానంద్, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు పనతల సురేష్ తదితరులు పాల్గొన్నారు. ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని పరిష్కారం కోసం కృషి చేయడం జనతా వారధి లక్ష్యమని నాయకులు తెలిపారు.

## ఉపాధ్యాయుల వ్యక్తిగత హాజరు విధానం నిలిపివేయాలి

○ నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్

**అమరావతి, (జర్నలిస్ట్ ఫైల్):** టీచర్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ సవరణలు, ఆమోద ప్రక్రియ కోసం హైస్కూల్ ఉపాధ్యాయులను వ్యక్తిగతంగా మండల విద్యా అధికారి కార్యాలయాలకు హాజరు కావాలని ఒత్తిడి చేయడం తక్షణమే నిలిపివేయాలని నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్ డిమాండ్ చేసింది.
సంఘం అధ్యక్షుడు కరణం హరికృష్ణ, ప్రధాన కార్యదర్శి మాగంటి శ్రీనివాసరావు ఒక ప్రకటనలో మాట్లాడుతూ, అవసరమైన డిక్లరేషన్‌లు ఇప్పటికే ప్రధానోపాధ్యాయుల ద్వారా సమర్పించబడి ధృవీకరణ పూర్తయిన నేపథ్యంలో మళ్లీ ఉపాధ్యాయులు కార్యాలయాలకు హాజరు కావాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. ప్రస్తుతం అమలు చేస్తున్న విధానం ఉపాధ్యాయులకు అనవసర ఇబ్బందులు కలిగించడమే కాకుండా, పాఠశాలల బోధన కార్యక్రమాలకు ఆటంకం కలిగిస్తోందని తెలిపారు. ప్రధానోపాధ్యాయుల ద్వారా సమర్పించిన వివరాల ఆధారంగా ఆమోద ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. ఉపాధ్యాయులను వ్యక్తిగత హాజరు నుంచి మినహాయిస్తూ ప్రభుత్వం తక్షణ ఆదేశాలు జారీ చేయాలని సంఘం నాయకులు కోరారు.

## హెరిటేజ్ పై వైసీపీవి నిరాధార ఆరోపణలు



○ ఒక్క ఆధారం చూపలేక... అసత్య ప్రచారం
○ కల్తీ నెయ్యి వ్యవహారాన్ని కప్పిపుచ్చుకునేందుకే...
○ శ్రీవారి ఫోటోలతో వైసీపీ అపచారం
○ దేవుడితో రాజకీయం తగదని ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ హెచ్చరిక

**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ ఫైల్):** నిజం గడప దాటకముందే అబద్ధం ఊరు చుట్టేస్తుందన్నట్లు ప్రస్తుతం రాష్ట్రంలో పరిస్థితి అట్లాగే వుంది. నోటికి వచ్చిన అబద్ధాలు ఆడటం, ఆరోపణలు చేయడం, దేవుడి పేరుతో రాజకీయాలు చేయడం వైసీపీ నాయకులకు వెన్నతో పెట్టిన విద్యగా మారిపోయిందని ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ వ్యాఖ్యానించారు. గత వైసీపీ హయాంలో టీటీడీలో ఎన్నో ఘోరాతి ఘోరాలు, మరెన్నో పాపిష్టి పనులకు తెగబడిన జగన్ అండ్ కో... ఇప్పుడు తాము ఏదో పవిత్రులం అయినట్లు జగన్నాటకాలు ఆడటం విడ్డూరంగా ఉందన్నారు. గత 35 ఏళ్లుగా ఎటువంటి మచ్చలేకుండా నడుస్తున్న హెరిటేజ్ సంస్థపై జగన్ తన అక్కసును వెళ్లగక్కుతున్నాడని మండిపడ్డారు. తిరుమల లడ్డూ కల్తీ మహాపాపం నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికే తప్పుడు ఆరోపణలు చేస్తూ.. శుక్రవారం శాసనమండలిలో వైసీపీ సభ్యులు ఏకంగా దేవుడి ఫోటోలతో గదరగోళం సృష్టించి మరింత దారుణమన్నారు.
గోవింద గోవింద అంటూ గోవింద నామాలపై నినాదాలు చేయడం... అరుపులు, కేకలు వేస్తూ దేవుడి ఫోటోలను టేబుల్‌పై విసిరేసి వెళ్లడం దేవదేవుడికే అపచారమని, వికృత చేష్టలతో స్వామి వారిని అవమానించిన తీరు మనసు కలచివేసిందన్నారు. ఈ మేరకు శుక్రవారం గుంటూరులో మన్నవ మోహనకృష్ణ మీడియాతో మాట్లాడుతూ... దేవుడు పట్ల భక్తి-భయం లేకుండా వైసీపీ నాయకులు ప్రవర్తిస్తున్నారని, చివరికి దైవం పట్ల పాపభీతి కూడా వారికి లేదన్నారు. ఎంతో పవిత్రమైన తిరుపతి లడ్డూ ప్రసాదాన్ని అపవిత్రం చేసి పాపం మూటకట్టుకున్నారని, ఇదే విషయం సీబీఐ వేసిన సిట్ సైతం స్పష్టం చేసిందని తెలిపారు. ఈ అంశం నుంచి ప్రజల దృష్టి మరల్చడానికి, సభలో చర్చలకు ఆటంకం కలిగించడానికి బడ్జెట్ సమావేశాలు ప్రారంభమైన నాటి నుంచి వైసీపీ సభ్యులు రచ్చ చేస్తున్నారన్నారు. ప్రజా సమస్యలతో పాటు తిరుపతి లడ్డూ అంశంపైనా చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ప్రకటించినా వైసీపీ సభ్యులు పట్టించుకోవడం లేదన్నారు.
ప్రజా సమస్యలపై చర్చించకుండా, తమ తప్పులు బయటపడకుండా వైసీపీ సభ్యులు ఎంతటి నీచానికైనా దిగజారిపోతున్నారని మండిపడ్డారు. తిరుపతి లడ్డూ కల్తీ వ్యవహారం బయటకు రావడంతో జగన్, వైసీపీ సభ్యులు డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారని, ప్రజలను వారిని పట్టించుకోవడం మానేశారని అన్నారు. మూడున్నర దశాబ్దాల హెరిటేజ్ ప్రజల నమ్మకాన్ని గెలుచుకుని వ్యాపార ప్రస్థానాన్ని ముందుకు సాగిస్తోందన్నారు. హెరిటేజ్‌కు, టీటీడీకి ఎటువంటి సంబంధం లేదని మోహనకృష్ణ తేల్చిచెప్పారు. దేవుడంటే భయం, భక్తి లేకుండా వ్యవహరిస్తున్న వైసీపీ నేతలు... ఏ మతాన్ని అయినా గౌరవించడం నేర్చుకోవాలన్నారు. చేసిన తప్పులు ఒప్పుకుని దేవుడిని క్షమాపణ వేడుకుంటే జగన్‌రెడ్డికి రాజకీయ భవిష్యత్తు ఉంటుందని మోహనకృష్ణ హెచ్చరించారు.

# మంత్రి సత్యకుమార్‌కు శాసన సభాధ్యక్షుని ప్రశంస

○ ప్రశ్నోత్తరాల కోసం బాగా హోంవర్క్ చేశారని వ్యాఖ్య
○ ఆసుపత్రుల అభివృద్ధి, సేవలపై సభలో సమగ్ర సమాధానమిచ్చిన మంత్రి



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** శుక్రవారం శాసన సభలో ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులడిగిన ప్రశ్నలకు సమాధానాలిచ్చిన వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్‌ను సభాధ్యక్ష స్థానంలో ఉన్న రఘురామకృష్ణంరాజు ప్రశంసించారు. సభ్యులకు సమాధాలిచ్చేందుకు మంత్రి హోంవర్క్ బాగా చేశారని సభ ఉపాధ్యక్షులు వ్యాఖ్యానించారు.
**ప్రశ్నలు-జవాబులు :** అనంతపురంలోని సర్వజనాసుపత్రి అభివృద్ధి, ఆ ప్రాంత ప్రజల అవసరాల మేరకు వైద్య సేవలు ఈ ఆసుపత్రి ద్వారా అందుతున్నాయా అని అనంతపురం అర్బన్ శాసన సభ్యులు దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ ప్రధాన ప్రశ్నను సంధించారు. ఆయనతో పాటు పుట్టపర్తి శాసన సభ్యురాలు పల్లె సింధూరారెడ్డి పలు అనుబంధ ప్రశ్నలను లేవనెత్తగా మంత్రి సత్యకుమార్ యాదవ్ పూర్తి వివరాలతో కూడిన సమాధానమిచ్చి సభాధ్యక్షుని మన్నన పొందారు.
**మంత్రి జవాబు :** అనంతపురం సర్వజనాసుపత్రిలో 560 పడకలు మాత్రమే మంజూరు కాగా ప్రస్తుతం మొత్తం 1348 పడకలతో విస్తృతమైన సేవలు ప్రజలకు అందుతున్నాయని, ఇందులో 1205 సాధారణ పడకలుండగా మరో 143 ఐసియు పడకలున్నాయని మంత్రి వివరించారు. ఈ విధంగా భారీ పడకల సంఖ్యతో ప్రజలకు సేవలందించేందుకు అవసరమైన అన్ని రకాల సదుపాయాలున్నాయని ఆయన తెలిపారు.
ఈ ఆసుపత్రిలో ఎంసిహెచ్ నిర్మాణం కోసం గత ప్రభుత్వం 2020లో పరిపాలనా అనుమతి ఇచ్చిన అనంతరం పనులు మందకొడిగా సాగాయని, తొలుత మొత్తం 7 అంతస్తులతో ఈ బ్లాకు నిర్మాణం జరగాలని అప్పటి ప్రభుత్వం నిర్ణయించినా 2 ఫ్లోర్ల నిర్మాణాలను మాత్రమే గత ప్రభుత్వం చేపట్టిందని, అయితే 5 అంతస్తుల నిర్మాణ పనులకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని మంత్రి సత్యకుమార్ యాదవ్ వివరించారు. ఆర్ అండ్ బి స్థలానికి సంబంధించిన అంశాలను సంబంధిత అధికారులతో చర్చించామని ఆయన అన్నారు.
పిఎంఅభిమ్ పథకం కింద చేపట్టిన 50 పడకల క్రిటికల్ కేర్ బ్లాకు నిర్మాణాన్ని శీఘ్రతరం చేశామని, మరో 3 నెలల్లో దీన్ని పూర్తి చేస్తామని మంత్రి సభకు తెలిపారు.
ఆసుపత్రిలో ఉచిత మందుల సరఫరా గురించి మంత్రి స్పందిస్తూ... ఈ విషయంలో గత ప్రభుత్వం రూ. 1000 కోట్ల మేర బకాయిలు పెట్టి సరఫరాదారులకు బిల్లులు చెల్లించకపోవడంతో కూటమి ప్రభుత్వం అధికారంలోకొచ్చిన మొదట్లో ఈ విషయంలో సమస్యలు ఎదురైన మాట వాస్తవమేనని సభకు తెలిపారు. అయితే కూటమి ప్రభుత్వం బకాయిలను చెల్లించి మందుల సరఫరా వ్యవస్థను గాడిన పెట్టడంతో మందుల సరఫరా సజావుగా జరుగుతోందని
మంత్రి అన్నారు. గతానికి భిన్నంగా మందులకు సంబంధించిన మొత్తం కేటాయింపుల్లో 20 శాతం మేరకు ఆసుపత్రుల స్థాయిలో అవసరాలను బట్టి మందుల్ని కొనుగోలు చేసేందుకు వెసులుబాటు కల్పించడంతో సత్ఫలితాలొస్తున్నాయని మంత్రి వివరించారు.
అనంతపురం ఆసుపత్రిలో పరిశుభ్రత(శానిటేషన్) మరియు భద్రత(సెక్యూరిటీ) సేవలకు సంబంధించి సభ్యురాలు పల్లె సింధూరారెడ్డి అడిగిన అనుబంధ ప్రశ్నకు మంత్రి సవివరమైన సమాధానమిచ్చారు. ఈ రెండు సేవలకు సంబంధించి పక్కాలెక్కలతో సిబ్బంది అవసరాల్ని గుర్తించి వివిధ ఏజెన్సీలకు సేవల బాధ్యత అప్పగించామని, ఈదిశగా ఎఫ్‌ఆర్‌యస్(ఫేషియల్ రికగ్నిషన్ సిస్టం) ఆధారంగా సిబ్బంది కేటాయింపు, హాజరులను పర్యవేక్షిస్తున్నామని మంత్రి సత్యకుమార్ యాదవ్ సభకు వివరించారు. సిబ్బంది కేటాయింపులు లక్ష్యాల మేరకు జరగకపోయినా ఇతర ఏమైనా అక్రమాలు జరిగితే జరిమానాలను విధించడంతో పాటు కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి సత్యకుమార్ యాదవ్ సభలో స్పష్టం చేశారు.

## మున్సిపల్ ఉపాధ్యాయులకు భవిష్యనిధి సౌకర్యం కల్పించాలి

○ ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు



**అమరావతి, (జర్నలిస్ట్ ఫైల్):** రాష్ట్రంలోని మున్సిపల్ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు భవిష్యనిధి సౌకర్యం కల్పించాలని ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు కోరారు. ఈ మేరకు రాష్ట్ర విద్యాశాఖ ప్రధాన కార్యదర్శి కోన శశిధర్‌ను సచివాలయంలో కలిసి నోబుల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకత్వంతో కలిసి వినతిపత్రం సమర్పించారు. గత కొన్ని సంవత్సరాలుగా మున్సిపల్ ఉపాధ్యాయుల జీతాల నుండి భవిష్యనిధి కోతలు జరగడం లేదని, అలాగే వారి డీఏ బకాయిలు సి.ఎస్.ఎస్‌లో చేరి పెరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. సాధారణంగా ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి భవిష్యనిధి లేదా ఇతర పింఛన్ విధానాల కింద జీతాల నుండి కోతలు అమలు చేయాల్సి ఉన్నప్పటికీ, మున్సిపల్ ఉపాధ్యాయుల విషయంలో అది జరగడం లేదని తెలిపారు. కొంతమంది ఉపాధ్యాయులకు సాధారణ భవిష్యనిధి ఖాతాలు ఉన్నప్పటికీ, అందరికీ ఒకే విధమైన సౌకర్యం లేకపోవడం అన్యాయమని అన్నారు. ఈ సమస్యను ఆర్థికశాఖ దృష్టికి తీసుకెళ్లగా, మున్సిపల్ పరిపాలన శాఖను సంప్రదించాలని సూచించినట్లు తెలిపారు. అనంతరం విద్యాశాఖ పరిధిలోకి ఈ ఉపాధ్యాయులు వచ్చిన విషయం ప్రస్తావిస్తూ, సమస్య పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. గత కొన్ని రోజులుగా ఈ అంశంపై అన్ని సంబంధిత శాఖలతో నిరంతరంగా సంప్రదింపులు జరిపినట్లు తెలిపారు. అదనంగా రాష్ట్రంలోని ఉన్నత పాఠశాలల్లో ఖాళీగా ఉన్న స్కూల్ అసిస్టెంట్ తెలుగు, హిందీ, శారీరక విద్యా ఉపాధ్యాయుల పోస్టులను అర్హత గల ద్వితీయ శ్రేణి ఉపాధ్యాయులతో పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలని కోరారు.
భవిత కేంద్రాల్లో పనిచేసిన ప్రత్యేక విద్యా ఉపాధ్యాయులను క్రమబద్ధీకరించి వేతన శ్రేణులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. నాలుగు వందల మంది శారీరక విద్యా ఉపాధ్యాయులకు వేసవి సెలవుల్లో బ్రిడ్జి లేదా త్వరిత కోర్సులకు అనుమతి ఇవ్వాలని సూచించారు.
మోడల్ పాఠశాలలు, ఎం.టి.ఎస్., వివిధ సొసైటీలు, గురుకుల పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల పదవీవిరమణ వయస్సును 60 నుండి 62 సంవత్సరాలకు పెంచాలని, యోధ సొసైటీలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల పనిభారం తగ్గించాలని, శారీరక విద్యా ఉపాధ్యాయుల పోస్టులను ప్రధాన ఉపాధ్యాయుల స్థాయికి మెరుగుపరచాలని, ఎయిడెడ్ పాఠశాలల్లో లాంగ్వేజ్ పండిట్లు మరియు శారీరక విద్యా పోస్టులను అప్‌గ్రేడ్ చేయాలని పలు అంశాలను ప్రతిపాదించారు. విద్యాశాఖ ప్రధాన కార్యదర్శి కోన శశిధర్ స్పందిస్తూ, ఆర్థికశాఖ అధికారులతో సంప్రదించి మున్సిపల్ ఉపాధ్యాయులకు భవిష్యనిధి సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అలాగే ప్రతిపాదించిన ఇతర సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తామని తెలిపారు. వినతిపత్రం సమర్పించిన వారిలో ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావుతో పాటు నోబుల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొనిగల హైమారావు, రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి జె. శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## ఎన్జీజీవో సంఘం ఆధ్వర్యంలో మహిళా దినోత్సవంకు ప్రత్యేక కార్యక్రమాలు



**గుంటూరు,(జర్నలిస్ట్ ఫైల్):** మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏపీ నాన్ గజిటెడ్ అండ్ గజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ (ఎన్జీజీవో) గుంటూరు జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగుల కోసం ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షులు ఘంటసాల శ్రీనివాసరావు వెల్లడించారు. మార్చి 3, 4 తేదీలలో మధ్యాహ్నం 1 గంట నుంచి సాయంత్రం 7 గంటల వరకు ఆటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడనున్నాయి. అలాగే మార్చి 7 శనివారం మధ్యాహ్నం 2 గంటల నుంచి అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన పాంప్లెట్‌ను జిల్లా అధ్యక్షులు ఘంటసాల శ్రీనివాసరావు, కార్యదర్శి శ్యాంసుందర్ శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు షేక్ నాగుల్ షరీఫ్ ఆధ్వర్యంలో విడుదల చేశారు. కార్యక్రమంలో జిల్లా ఉమెన్ వింగ్ చైర్‌పర్సన్ ఎస్.కె. తాజున్నీసా, కన్వీనర్ ఎం. విజయలక్ష్మి, మహిళా విభాగం కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. జిల్లాలోని మహిళా ఉద్యోగులందరూ ఈ సదవకాశాన్ని వినియోగించుకుని అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సంఘం నాయకులు కోరారు.

## జీజీహెచ్‌లో "పేషెంట్-డాక్టర్ ఇంటరాక్షన్"



**గుంటూరు,(జర్నలిస్ట్ ఫైల్):** ప్రభుత్వ సమగ్ర వైద్యశాల (జీజీహెచ్) గుంటూరులో 55వ వారం "పేషెంట్--డాక్టర్ ఇంటరాక్షన్ -- మీ కోసం మేము" కార్యక్రమాన్ని సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్ఎస్వీ రమణ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు. ప్రతి వారం రోగులు, వారి బంధువులతో ప్రత్యక్షంగా మాట్లాడి సమస్యలను తెలుసుకునే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆస్పత్రి వర్గాలు వెల్లడించాయి.
ఈ వారం మూడవ శుక్రవారం నిర్వహించనున్న "స్వర్ణాంధ్ర--స్వచ్ఛాంధ్ర" కార్యక్రమంలో భాగంగా మొక్కల పెంపకం కార్యక్రమాన్ని చేపట్టారు. జాగృతి సేవా సంస్థ సౌజన్యంతో నాగరాజుకుమారి దాతృత్వంతో రోగులకు మొక్కలు పంపిణీ చేసి, వాటిని సంరక్షించాలని సూచించారు. ఆస్పత్రి ప్రాంగణంలో పచ్చదనాన్ని పెంపొందించడం ద్వారా ఆరోగ్యకరమైన వాతావరణాన్ని సృష్టించాలనే లక్ష్యంతో ఈ చర్యలు తీసుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ రమణ మాట్లాడుతూ ఆస్పత్రిలో రోగులు, వారి బంధువులు తప్పనిసరిగా పాటించాల్సిన నియమావళి, అందుబాటులో ఉన్న వైద్య సదుపాయాలు, పరిశుభ్రత నిర్వహణపై అవగాహన కల్పించారు. ఆస్పత్రి సౌకర్యాలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డీసీఎస్‌ఆర్‌ఎంఓ డాక్టర్ శ్రీనివాసరాజు, ఏఆర్‌ఎంఓ శ్రీదేవి తదితర జీజీహెచ్ సిబ్బంది పాల్గొన్నారు.

## మంగళగిరిలో అంతర్జాతీయ సదస్సు తొలి రోజు విజయవంతం



**మంగళగిరి, (జర్నలిస్ట్ ఫైల్ ):** మంగళగిరిలోని నిర్మల కాలేజ్ ఆఫ్ ఫార్మసీ (స్వయం ప్రతిపత్తి) ఆధ్వర్యంలో, సీఎస్ఐఆర్ సహకారంతో నిర్వహిస్తున్న "సుస్థిర ఔషధ రూపకల్పన మరియు నూతన నానో కణ అభివృద్ధి: ప్రోటీన్ మరియు సాంకేతిక బదిలీ-2026" అంతర్జాతీయ సదస్సు తొలి రోజు కార్యక్రమాలు ఘనంగా, విజయవంతంగా ముగిశాయి. సదస్సు ప్రారంభోత్సవానికి ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ కె. గంగాధరరావు ముఖ్య అతిథిగా హాజరై సదస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా సిస్టర్ అగథ, వైస్ ప్రొవిన్షియలేట్ ప్రతినిధి పాల్గొన్నారు.
కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు, పరిశోధకులు, అధ్యాపకులు, ఔషధ పరిశ్రమల శాస్త్రవేత్తలు సమర్పించిన తాజా సాంకేతికతలు, ఆవిష్కరణలు, పరిశోధనలతో కూడిన స్మారక గ్రంథాన్ని ముఖ్య అతిథులు ఆవిష్కరించారు.
"నానో కణ లిపిడ్ మరియు ప్రోటీన్ మోతాదు అభివృద్ధి" ప్రధాన అంశంగా జరిగిన ఈ సదస్సులో దేశ విదేశాల ప్రముఖ శాస్త్రవేత్తలు పాల్గొన్నారు. సెర్బియా దేశానికి చెందిన డాక్టర్ నెబోయ్షా పావ్లోవిచ్ ఆన్‌లైన్ వేదికగా తమ పరిశోధనలను వివరించి శాస్త్రీయ చర్చలు నిర్వహించారు. ప్రత్యక్షంగా డాక్టర్ ఎం. విద్యావతి (తిరుపతి), డాక్టర్ చంద్రయ్య గోడుగు (హైదరాబాద్) తమ ఉపన్యాసాల ద్వారా నానో సాంకేతికత, ప్రోటీన్ మోతాదు అభివృద్ధి, సుస్థిర ఔషధ రూపకల్పన, కృత్రిమ మేధస్సు ఆధారిత ఆధునిక పరిణామాలపై విశదీకరించారు. విద్యార్థులు స్పీకర్లతో నేరుగా సంభాషించి ఔషధ రంగంలో తాజా సాంకేతికతలు, ఆవిష్కరణలు, కృత్రిమ మేధస్సు ఆధారిత అభివృద్ధులపై విలువైన అవగాహన పొందారు.
ముఖ్య అతిథులు, స్పీకర్లను నిర్వాహకులు సత్కరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రతినిధి సిస్టర్ జి. నిర్మల జ్యోతి, ప్రిన్సిపాల్ డాక్టర్ బి. పాముల రెడ్డి, నిర్వహణ కార్యదర్శి డాక్టర్ హరేకృష్ణరాయ్, విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సదస్సులో ఔషధ పరిశ్రమల శాస్త్రవేత్తలు, వివిధ ఔషధ విద్యాసంస్థల అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు ప్రత్యక్షంగా, ఆన్‌లైన్ ద్వారా ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమ నిర్వహణకు ఏఈసీసీ, ఐడీపీ, గ్లోబల్ రీచ్, ఎల్ఈఓ, కేసీ ఓవర్సీస్, గ్లోబల్ డిగ్రీస్, ఫ్లై బీ, ఎడ్యువేట్ ఓవర్సీస్, సీజీబీబీ, సౌత్ ఇండియన్ బ్యాంక్ సంస్థలు సహ ప్రాయోజకులుగా సహకరించాయి. సదస్సు రెండవ రోజు ముగింపు కార్యక్రమానికి ప్రొఫెసర్ కె. తేజోమూర్తి, డాక్టర్ అ-రూప్ కుమార్ మిశ్రా ప్రత్యేక అతిథులుగా హాజరుకానున్నారు. ఈ సదస్సు ఔషధ రంగంలో సుస్థిర రూపకల్పన, నూతన ఆవిష్కరణలు, అంతర్జాతీయ శాస్త్రీయ సహకారానికి వేదికగా నిలిచిందని నిర్వాహకులు తెలిపారు.

# సీఎం రాక కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారు : ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ

○ సీఎం పర్యటనకు ఏర్పాట్లు పూర్తి
○ సభా ప్రాంగణాన్ని పరిశీలించిన చీఫ్ విప్ జీవీ, జిల్లా కలెక్టర్, ఎస్పీ



**వినుకొండ (జర్నలిస్ట్ ఫైల్ ) :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వినుకొండ పర్యటనకు ఏర్పాట్లు పూర్తయ్యాయని ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు వెల్లడించారు స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొనేందుకు సీఎం చంద్రబాబు నాయుడు శనివారం మధ్యాహ్నం 12 గంటలకు వినుకొండకు చేరుకుంటారని జీవీ ఆంజనేయులు వెల్లడించారు. పట్టణంలోని ఎన్ఎస్పీ కాలనీలోని ప్రజావేదిక సభా ప్రాంగణాన్ని చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, జిల్లా కలెక్టర్ కృతికాశుక్ల, ఎస్పీ బి. కృష్ణారావులతో కలిసి సందర్శించారు. సభ నిర్వహణ తీరుతెన్ను, సీఎం రాకకోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక మార్గాన్ని పరిశీలించారు. సీఎం చంద్రబాబు సందర్శించనున్న స్వచ్ఛరత్నం స్టాల్స్ ను సందర్శించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ వినుకొండ పట్టణ శాశ్వత తాగునీటి పథకానికి రూ. 210 కోట్లు నిధులు ఇచ్చిన సీఎం చంద్రబాబు నాయుడు కృతజ్ఞతలు తెలిపారు. రూ. 9.60 లక్షల కోట్లు అప్పులు చేసిన జగన్ రాష్ట్రాన్ని దోచుకున్నారని జీవీ ధ్వజమెత్తారు. విదేశీ పెట్టుబడులు ఆకర్షించడంలో దేశంలో ఆంధ్రప్రదేశ్ మొదటి స్థానంలో నిలిచిందని, రూ. 13 లక్షల కోట్ల పెట్టుబడులు ఏపీకి రావటంలో సీఎం చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ కృషి ఎంతో ఉందన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించేందుకు ఎన్డీయే ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని, ఆరోగ్య ఆంధ్ర సాధించాలంటే స్వచ్ఛాంధ్ర సాధించాలన్నారు. స్వచ్ఛాంధ్ర సాధించి, స్వర్ణాంధ్రగా రాష్ట్రం అడుగులు వేయాలన్నదే చంద్రబాబు నాయుడు తపన అని జీవీ అన్నారు. రాష్ట్రంలో ఆయు:ప్రమాణం 75 ఏళ్ళ నుండి 90 ఏళ్ళకు పెంచడమే ఆరోగ్య ఆంధ్ర లక్ష్యమని జీవీ వివరించారు.
జగన్ అధికారం నుండి దిగిపోతూ చెత్తమీద పన్ను వేయటమేకాక, 85 లక్షల టన్నులు చెత్త వదలి వెళితే రాష్ట్రాన్ని చక్కబెట్టే బాధ్యత చంద్రబాబు తీసుకున్నారని అన్నారు. వినుకొండ పురపాలక సంఘానికి రాష్ట్రంలో 9వ ర్యాంకు రాగా రానున్న రోజుల్లో మొదటి ర్యాంకులో నిలిపేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. చంద్రబాబు నాయుడు హయాంలో 23 లక్షల మరుగుదొడ్లు నిర్మించామని చెప్పారు. ప్రజల మేలు కోరేది కూటమి ప్రభుత్వమేనని జీవీ స్పష్టం చేశారు. వినుకొండ నియోజకవర్గానికి అవసరమైన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సీఎంకు వివరిస్తానని, ఎన్ఎస్పీ స్థలంలో అత్యాధునిక హంగులతో తీర్చిదిద్దేందుకు సీఎం సహకారం కోరతామని జీవీ వెల్లడించారు. అప్పుల భారం ఉన్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన మాట కోసం సూపర్ సిక్స్ పథకాలకు రూ. 70 వేల కోట్లు ఏటా ఖర్చుచేస్తున్నామన్నారు.

### సీఎం చంద్రబాబు నాయుడు షెడ్యూలు ఇలా...

మధ్నాహం 12:40 గంలకు సీఎం చంద్రబాబు వినుకొండ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడామైనదానంలో హెలీపాడ్ వద్దకు చేరుకుంటారు. అక్కడ నుండి రోడ్డు మార్గంలో పట్టణంలోని ఎన్ఎస్పీ మైదానంలో ఏర్పాటు చేసిన ప్రజావేదికకు చేరుకుంటారు. ప్రజావేదికలో ప్రజలను ఉద్దేశించి సీఎం చంద్రబాబు నాయుడు ప్రసంగించనున్నారు. అనంతరం స్వచ్ఛరత్నం స్టాల్ను సీఎం చంద్రబాబు నాయుడు పరిశీలించనున్నారు. మధ్యాహ్నం 3:05 గంటల నుండి 4:35 గంటల వరకు ప్రజావేదిక సమీపంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక శిబిరంలో పార్టీ ముఖ్య కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో సీఎం పాల్గొంటారు. అనంతరం వినుకొండ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిని సీఎం చంద్రబాబు నాయుడు సందర్శిస్తారు. ఆసుపత్రిలో బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణపై సమీక్షిస్తారు. అనంతరం తిరిగి జూనియర్ కాలేజీ క్రీడా మైదానంలోని హెలీప్యాడ్ వద్దకు చేరుకుంటారు. సాయంత్రం 5:45 గంటలకుసీఎం చంద్రబాబు వినుకొండ నుండి ఉండవల్లిలోని తన నివాసానికి బయలు దేరి వెళతారు.

Edited, Printed and Published by D.Ajay at Express Printers and Publishers D.No. 3-28-1, Brundavan Gardens, Guntur (A.P)-522006. RNI No. 52813/1993.
Administration Office : 126-352, Between 4th & 5th lanes , Kodandarama Nagar, Gorlavaripalem Donka, Gorantla, Guntur (AP)-522034. Ph 8106539118, 7416812467